
www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 27 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 327 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



హైదరాబాద్ లో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటైన ఎగ్జిబిషన్‌లో శనివారం చర్కాపై నూలు వడుకుతున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:

## పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి



- తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
- భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం
- సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం
- పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన

ఇస్లామాబాద్,ఏప్రిల్26( వెలుతురు): జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం 2 లో..

## మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులతో సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26: బేగంపేట్ టూరిజం ప్లాజా లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కార కార్యక్రమం.. ముఖ్యఅతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటర్మీడియట్ లో మంచి ర్యాంకులు సాధించిన 200 మంది విద్యార్థులకు అవార్డులతో సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ



సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్ ,టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్,బీసీ సంక్షేమ శాఖ కమిషన్ బాల మాయాదేవి , గురుకుల సెక్రటరీ సైదులు ,బీసీ సంక్షేమ శాఖ అధికారులు ,విద్యార్థులు .. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల లో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇంటర్మీడియట్ 2 లో..



భారత్ సమ్మిట్ గ్లోబల్ జస్టిస్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, ఎల్ఓపీ రాహుల్ గాంధీ కి ప్రత్యేక జ్ఞాపికను అందజేసిన మంత్రి సురేఖ.

సంతోషంగా స్వీకరించిన రాహుల్... థ్యాంక్యూ అంటూ బుద్ధుడి ప్రతిమను స్వీకరించిన రాహుల్ గాంధీ.

గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ లో నిర్వహించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నామని మంత్రి సురేఖ స్పష్టీకరణ .

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:

# విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం






- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సీఎం తదితరులు

**విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.**

హైదరాబాద్,ఏప్రిల్ 26( వెలుతురు): కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని,



చారిత్రాత్మకమైన హైదరాబాద్ నడిబొడ్డున జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో ప్రసంగించడం సంతోషంగా ఉంది.

\- మంత్రి కొండా సురేఖ

అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య 2 లో..

## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్



సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు.

## హైదరాబాద్ విడిచి వెళ్లండి

- పాక్ పౌరులకు పోలీసుల నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్26( వెలుతురు): ఆదివారంలోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లిపోవాలని ... హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటు-న్నట్లు- గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్26( వెలుతురు): వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో 2 లో..



## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

- తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 26( వెలుతురు): సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది 2 లో..



## శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

- మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ
- డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్



హైదరాబాద్,ఏప్రిల్26( వెలుతురు): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు 2 లో..



హైదరాబాద్ నగరంలోని హెచ్ఐసీసీ నోవాటెల్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, వివిధ దేశాల ప్రతినిధులు హాజరైన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:

## టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక

- మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా
- మత్స్యకారుల 'సేవలో' పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు

శ్రీకాకుళం,ఏప్రిల్ 26( వెలుతురు): టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని.. కొందరు జాలర్ల ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల 'సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం 2 లో..



## సింధూజలాల నిలిపివేత నిర్ణయం

- పాక్‌లో తీవ్ర నీటి సంక్షోభం
- తాజా పరిస్థితులపై మీమ్స్

న్యూఢిల్లీ,ఏప్రిల్26( వెలుతురు): పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌కు సింధు జలాలను సరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అసలే నీటి కొరతతో అల్లాడి పోతున్న పాకిస్తాన్‌కు భారత్ నిర్ణయంతో పెద్ద 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి

దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు- భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్‌ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్‌ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## సింధూజలాల నిలిపివేత నిర్ణయం

ఎదురు దెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత కొద్దిరోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్తాన్‌లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్లు లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. భారత్.. పాక్‌కు నీటి సరఫరా ఆపివేయటం, అక్కడి పరిస్థితులపై సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్స్, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన వారే ఈ మీమ్స్, వీడియోలు పోస్టు చేయటం గమనార్హం. వారిపై వారే సెటైర్లు వేసుకుంటూ ఉన్నారు. ఫైజన్ అనే పాకిస్తాన్ నెటిజన్.. నీటిని ఇవ్వాలంటూ చేతులు జోడించి వేడుకున్నాడు. చాలా మంది పాకిస్థానీలు తమ పరిస్థితిని కామెడీగా ప్రపంచానికి తెలియజేస్తున్నారు. మరికొంతమంది మాత్రం బాధపడుతూ కామెంట్లు- చేస్తున్నారు. ఇండియా పాకిస్తాన్ మీద బాంబు వేస్తే.. ఇంతటితో గొడవ ముగుస్తుందని ఓ పాకిస్తానీ నెటిజన్ కామెంట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తానీల వీసాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. సాధారణ వీసాల గడుపు రేపటితో తీరనుంది. మెడికల్ వీసాల గడువు 29 వరకు ఉంది. గడువు తేదీ కంటే ముందే పాకిస్తానీలు ఇండియా వదిలి వెళ్లిపోవాలని విదేశీ వ్యవహారాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తానీలు తమ దేశానికి క్యూలు కట్టారు. సరిహద్దు దగ్గర పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కిలోమీటర్ల వరకు లైను ఉంది. అందరూ తమ తట్టా బుట్టా సర్దుకుని పాకిస్తాన్ వెళ్లిపోతున్నారు. భారత్ తీసుకున్న నిర్ణయంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం




రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

### అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళు_న్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

### చారిత్రాత్మకమైన హైదరాబాద్ నడిబొడ్డున జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో ప్రసంగించడం సంతోషంగా ఉంది.

భారత్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్ లో మంత్రి కొండా సురేఖ ప్రసంగం పాయింట్లు. చారిత్రాత్మకమైన హైదరాబాద్ నడిబొడ్డున జరుగుతున్న భారత్ సమ్మిట్ లో ప్రసంగించడం సంతోషంగా ఉంది. ఈ సెషన్ యొక్క థీమ్ “Accelerating Climate Justice”.ఇది మన దేశానికి, ప్రపంచానికి చాలా అత్యవసరం... సందర్భోచితం. ఇది ఇకపై సైద్ధాంతిక ఆలోచన మాత్రమే కాదు. ఇది ఒక సజీవ వాస్తవికత కూడా. పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటూ ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో కూడా వాతావరణ మార్పులు పెరుగుతుండటాన్ని మనం చూస్తున్నాము అస్థిర వర్షపాతం, రికార్డు స్థాయిలో వేడిగాలులు, వరదలు, జీవవైవిధ్యం కోల్పోవడం జరుగుతున్నాయి. ఈ సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా ఉన్నప్పటికీ, దాని ప్రభావాలు మన అందరికీ స్థానికంగా కూడా ఉంటాయనీ తెల్సిందే. రైతులు, గిరిజనలు, మహిళలు, పిల్లలు, పట్టణ మురికివాడల నివాసితులు కార్బన్ ఉద్గారాలకు అతి తక్కువ కారణం. అయినప్పటికీ, వారు ఎక్కువగా బాధితులు అవుతున్నారు. ఈ విషయంలో మనం వేగంగా... న్యాయంగా వ్యవహరించాలి. లేకపోతే చాలా నష్టపోతాం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం... మేము ఇప్పటికే ఈ మార్గంలో వెళ్తున్నాం. వనమహొత్సవం వంటి కార్యక్రమాల ద్వారా తెలంగాణలో పచ్చదనం జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించడానికి మా ప్రభుత్వం 273 కోట్లకు పైగా మొక్కలను నాటింది. మా రాష్ట్ర ప్రభుత్వం అందరికీ శుభ్రమైన మరియు సురక్షితమైన తాగునీటిని ఇస్తున్నది. మా ప్రభుత్వం, ముఖ్యంగా మా శాఖ సౌరశక్తిని ప్రోత్సహిస్తున్నది. సన్నబియ్యం వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించమని రైతులను ప్రోత్సహించాం. అడవుల్లో ఉండే గిరిజనలకు స్థిరమైన వనరుల నిర్వహణలో సమాజ హక్కులు, శిక్షణ ఇస్తున్నాం. వాతావరణ న్యాయాన్ని వేగవంతం చేయడం ప్రభుత్వాల పని మాత్రమే కాదు. దీనికి విద్యావేత్తలు, పరిశ్రమలు, యువత, పౌర సమాజం క్షేత్రస్థాయిలోని సంఘాల భాగస్వామ్యం అవసరం. ఈ మంచి సమావేశం ఆ సమిష్టి స్ఫూర్తికి కేంద్ర బిందువు అవుతుందని నేను బలంగా విశ్వసిస్తున్న. మన యువత వాతావరణ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందనీ నేను బలంగా నమ్ముతున్న.

## మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులతో సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

విద్యార్థులకు ,వారి తల్లిదండ్రులకు అభినందనలు శుభాకాంక్షలు విద్యార్థి సంఘ నాయకుడిగా మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించాల్సిందే ఈ సత్కారం ద్వారా మిగతా విద్యార్థులు నేను కూడా ర్యాంకులు తెచ్చుకోవాలి అని స్ఫూర్తి పొందాలి విద్యార్థుల తల్లిదండ్రులు , మాతృదేవో భవ,పితృదేవో భవ ,ఆచార్య దేవో భవ అని ఉపాధ్యాయులను గౌరవించుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలి అధికారుల నిరంతర పర్యవక్షణ తో వసతి సౌకర్యాలు కల్పిస్తున్నాం.. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచాం.. మీ గ్రామ గౌరవాన్ని ,సంస్థ గౌరవాన్ని కాపాడారు ఇది ఇక్కడికే పరిమితం కాదు.. భవిష్యత్ లో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి గ్రామీణ స్థాయిలో తల్లిదండ్రులకు చదువురాక వ్యవసాయ చేసుకునే స్థాయి నుండి ఈ స్థాయికి కష్టపడి ఎదిగాం హార్డ్ వర్క్ తో పాటు ఎక్కడ పోయిన గెలవాలి అంటే స్పీకింగ్ స్కిల్స్ మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలి..ఎక్కడ తడబాటు లేకుండా చెప్పాల్సింది చెప్పాలి రైటింగ్ స్కిల్స్ పెంపొందించుకోవాలి.. సమస్య వస్తె ఎలా అధిగమించాలి అని నైపుణ్యాన్ని నేర్చుకోవాలి ఈ మూడు స్కిల్స్ ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు ఉన్నత విద్య లో అడ్మిషన్స్ ప్రాసెస్ ,ట్రైనింగ్ ,మనకి ర్యాంకుల సంబంధం లేదు అనకుండా వారికి అండగా ఉండాలి..వారికి గైడ్ చేయాలి మంచి ప్రతిభ కనబరిచిన వారికి సత్కారం చేస్తాం.. రిజల్ట్ తక్కువ వచ్చిన పాఠశాల పై కూడా రివ్యూ చేస్తాం ..వారిలో మార్పు తీసుకొస్తాం వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించేలా ప్రణాళికలతో ముందుకు పోతాం 327 గురుకులాల్లో 700 పైగా హాస్టల్ లలో ప్రభుత్వమే అబ్బురపడేలా గురుకులాల్లో రిజల్ట్ వస్తుందనేలా సాధించాలిగురుకులాల్లో అదనపు కరికులం యాక్టివిటీస్ సాధించాలి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తీసుకొస్తున్నాం. స్పోర్ట్స్ లో సైతం రాణించాలి మే 10 నుండి జరిగే 150 దేశాలు పాల్గొంటున్న అందాల పోటీల ప్రారంభోత్సవ వేడుకల్లో మీకు కూడా ఆహ్వానం ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.. పాల్గొనండి అక్కడ జరిగే పోటీల్లో చూడడానికి ప్రత్యక్షంగా పాల్గొనడానికి అవకాశం ఇస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు గురుకులాల మీద విశ్వాసం ఉంచి పంపారు.. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం.. విద్యార్థులే నా పిల్లలు అనే విధంగా విద్యాబోధన అందించాలి చదువుకొని లక్ష్యాన్ని గమ్యాన్ని చేరుకోవాలి ఎంత బతికినమా పేరు తెచ్చుకున్నమా.. తల్లిదండ్రులకు పేరు తెచ్చామా అనే విధంగా ఉండాలి ఇప్పుడు ర్యాంకులు రాని వారు.. వచ్చే సంవత్సరం సాధించాలి ఇపుడు మంచి మార్కులు సాధించిన ఫస్ట్ ఇయర్ విద్యార్థులు సెకండ్ ఇయర్ లో కూడా సాధించాలి..

# టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక

మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్టు-నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు. గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్లు సాధించారని గుర్తుచేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో ఏపీ నుంచే 29శాతం అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు- చేశామని..అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హామీ ఇచ్చి మాట నిలబెట్టు-కున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెనుకబడిన జిల్లా అంటూ విని విని విని బాధపడుతూ వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయింది. పోర్ట్‌తో పాటు- ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్‌లు నిర్మిస్తాం. ఏం తక్కవ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి.. సహకారం అందిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. కాగా.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిచనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించనున్నారు.ఈ పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.

### శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ- అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు. అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు- రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు. ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం-టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరినీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తెలంగాణతో పాటు- హైదరాబాద్ లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్, రోహింగ్యాలను వెళ్లగొట్టకపోతే భాగ్య నగరం మండుతుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. హైదరాబాద్ లో 70 వేల మంది రోహింగ్యాలు ఉన్నారని అంటున్నారు.. ఇంతకీ ఏం జరుగుతున్నాదని ప్రశ్నించారు. గతంలో డీజీపీ ఆఫీసు మీద బురఖాలో వచ్చి దాడి చేసిన ఘటనను మర్చిపోవద్దని గుర్తు చేశారు. అహింసో పరమో ధర్మో అనేది మా నినాదం కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస ఉంటది అని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# పహల్గాం ఉగ్రదాడి అనాగరిక పిరికి పందల చర్య

- జమ్ము కాశ్మీర్ ప్రజలకు భారత పౌర సమాజం అండగా ఉంటుంది
- మోత్కుపల్లి నరసింహులు మాజీ మంత్రివర్యులు



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
జమ్ము కాశ్మీర్ పహల్గాం యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి మరణహోమం అమానవీయమని, ఈ దాడి ని ఖండిస్తున్నానని మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు అన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశ పౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్య అని ఈ దాడిని యూత్ భారత పౌర సమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువుల లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతుందని ఇది ముమ్మాటికి పిరికిపంద చర్య అని స్పష్టం చేశారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు. పర్యటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజలకు నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గారి చొరవతో దుబాయ్ నుండి సొంత ప్రాంతం హుస్నాబాద్ చేరుకున్న గల్ఫ్ బాధితుడు చొప్పరి లింగయ్య...

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**



ఫ్లైట్ టికెట్ కు డబ్బులు చెల్లించి గల్ఫ్ బాధితుడు చొప్పరి లింగయ్య ను హైదరాబాద్ తీసుకొచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ గతవారం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ తనని ఇండియా తీసుకోవాలని హుస్నాబాద్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు చొప్పరి లింగయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని సెల్ఫీ విడియో ద్వారా విజ్ఞప్తి చేశారు.. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పరి లింగయ్య కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి ఏం వినోద్ కుమార్ ,వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి లను సమన్వయం చేశారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ పంపించిన పలువురు ఎన్నారై ప్రతినిధులు అనారోగ్యంతో ఉన్న చొప్పరి లింగయ్య వద్దకు వెళ్లిన పరామర్శించి ధైర్యం చెప్పారు.. అనారాగ్యంతో ఇబ్బందులు పడుతున్న తనకి బాగోగులు చూసుకోవడానికి పంపించి ఫ్లైట్ టికెట్ డబ్బులు చెల్లించి స్వగ్రామానికి తీసుకొచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు తెలిపిన చొప్పరి లింగయ్య,ఆయన కుటుంబ సభ్యులు.

# బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

- తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య



**వరంగల్,ఏప్రిల్26( వెలుతురు):**
బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్గ÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్ల లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

# పారదర్శకత, ప్రతిభ, ప్రభుత్వ నియామకాలకు మూల సూత్రాలు

\- జలశక్తి శాఖ మంత్రి రాజ్ భూషణ్




**వెలుతురు హైదరాబాద్ 26 ఏప్రిల్ 2025:**
ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్న గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హామీకి అనుగుణంగా 15వ విడత ఉద్యోగ మేళాను శనివారం రోజున దేశవ్యాప్తంగా 47 చోట్ల నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ బాగ్ లింగంపల్లిలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ జల శక్తి శాఖ సహాయ మంత్రి డాక్టర్ రాజ్ భూషణ్ చౌధరి ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా ఎంపికైన 130 మంది యువతకు నియామక పత్రాలను అందించారు. యువత సాధికారత, ప్రజాసేవను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు ఉద్యోగ మేళా నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఇది ఎక్కువగా ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా వికసిత్ భారత్ దార్శనికతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం నియామకాలకు సంబంధించిన వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. "జాప్యం, పక్షపాతం అనే శకం ముగిసింది. ఎస్ఎస్‌సీ, ఇతర సంస్థలు ఇప్పుడు నియామక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి వేగంగా పూర్తి చేస్తున్నాయి" అని వ్యాఖ్యానించారు. కొత్తగా నియమితులైన యువత ఆయా శాఖల్లో పనిచేయడమే కాకుండా మార్పుకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తారని అన్నారు. ప్రభుత్వ పరిపాలనలో నూతన సృజనాత్మకతను, శక్తిని తీసుకువస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ శ్రీమతి మిథాలీ మధుస్మిత (హైదరాబాద్), ఆదాయపు పన్ను (ఇన్వెస్టిగేషన్) డైరెక్టర్ జనరల్ ఆనంద్ బైవార్ (హైదరాబాద్), ఆదాయపు పన్ను ముఖ్య కమిషనర్ ఆదాయశ్రీ సురేష్ బత్తిని తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన యువతకు సంబంధించిన 51,000కు పైగా నియామక పత్రాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందించిన ప్రధాని నరేంద్ర మోదీ.. దేశవ్యాప్తంగా జరుగుతోన్న ఉద్యోగ మేళా సభలను ఉద్దేశించి మాట్లాడారు.



# పాక్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలుంటాయ్

- తుపాకీ పట్టినోడు ఆ తుపాకికే బలిగాక తప్పదు
- ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన
- 30 ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆ దేశ రక్షణ మంత్రి అంగీకరించారు
- బిచ్చమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదు
- అభివృద్ధిలో దూసుకుపోతున్న భారత్ ను చూసి ఓర్వలేకపోతోంది
- మోదీ సర్కార్ తీసుకునే కఠిన నిర్ణయాలకు అండగా నిలవండి
- రోజ్ గార్ మేళా మోదీకి ఇష్టమైన కార్యక్రమం
- 10 లక్షల ఉద్యోగాల భర్తీ మార్క్ కు చేరుకున్నాం
- కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు హ్యాట్సాఫ్
- ఇష్టపడి పనిచేసి దేశానికి సేవ చేయండి
- సంక్షేమ పథకాలు చిట్టచివరి వ్యక్తికి కూడా అందేలా చేయండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- హైదరాబాద్ ఎంసీహెచ్ఆర్డీ లో 'రోజ్ గార్ మేళా'లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- ఉద్యోగాలకు ఎంపికైన 100 మందికి అపాయిట్ మెంట్ లెటర్లు అందజేత






**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా పాకిస్తాన్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలుండబోతున్నాయని అన్నారు. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోబోతోందని, ఇందుకు యావత్ దేశం అండగా నిలవాలని కోరారు.

శనివారం రోజున హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన 'రోజ్ గార్ మేళా' కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జీఎస్టీ చీఫ్ కమిషనర్లు సందీప్ ప్రకాశ్, వి.సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి అత్యంత ఇష్టమైన కార్యక్రమం "రోజ్ గార్ మేళా". 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్న మాట నిలబెట్టుకున్న నాయకుడు మోదీ. 2022 అక్టోబర్ 22న 'ప్రారంభమైన రోజ్ గార్ మేళా' నేటికీ కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు 14 రోజ్ గార్ మేళాలను నిర్వహించి 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసినం.

ఈరోజు 15వ రోజ్ గార్ మేళా ద్వారా దేశవ్యాప్తంగా 51 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. అంటే దాదాపు 10 లక్షల మార్క్ కు చేరుకున్నట్లే... ఏ చిన్న అవినీతికి, పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత గడువులోగా ఇన్ని లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం మామూలు విషయం కాదు. మోదీ ప్రభుత్వానికి ఆ ఘనత దక్కింది. వాస్తవానికి ప్రభుత్వ శాఖల్లో ఖాళీలుంటే.. ఇతర ఉద్యోగులపై భారం పడుతోంది. తద్వారా మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించడం కష్టమైంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు ఏ శాఖలో ఖాళీగా ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ఆయా పోస్టులను ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేసిన దాఖలాల్లేవ్. ఆ ఘనత మోదీకే దక్కుతోంది.

దేశవ్యాప్తంగా ఈరోజు 47 కేంద్రాల్లో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాం. 51 వేల మందికి అపాయిట్ మెంట్ లెటర్లు ఇవ్వడం గొప్ప విషయం. మన రాష్ట్రం విషయానికొస్తే హైదరాబాద్ సికింద్రాబాద్ లో నిర్వహించుకుంటున్నాం. ఇక్కడ ఎంసీహెచ్ఆర్డీ కేంద్రం నుండి సుమారు 700 మంది అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోబోతున్నారు. వీరిలో 100 మంది అభ్యర్థులకు నా చేతుల మీదుగా నియమాక పత్రాలు అందించడం ఆనందంగా ఉంది. ఈరోజు అపాయిట్ మెంట్ లెటర్లు అందుకోబోతున్న అభ్యర్థులకు, వారి కుటుంబ సభ్యులకు నా శుభాకాంక్షలు. వాస్తవానికి ఒక్కో పోస్టుకు భారీ ఎత్తున పోటీ నెలకొంది. ఆ పోటీని తట్టుకుని పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించిన మీ అందరికీ హ్యాట్సాఫ్..

ఎంతో కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించిన మీరంతా ఇకపై మీకప్పగించిన బాధ్యతలను ఇష్టపడి నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకోండి. ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చే టెక్నాలజీని, ఉద్యోగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగండి. మీకు తెలుసు. ఉద్యోగావకాశాల సృష్టికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నది మోదీగారి సంకల్పం. అందుకే 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసుకోగలిగాం. మాట ఇస్తే నెరవేర్చే ప్రభుత్వం నరేంద్రమోదీదే. గతంలో క్రమం తప్పకుండా వివిధ శాఖల్లోని ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసిన దాఖల్లేవు. ఆ ఘనత మోదీకే దక్కుతోంది.

అంతేగాదు స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా పేరుతో ఉద్యోగాలు చేసే స్థాయి నుండి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి మన భారతీయ యువతను ప్రోత్సహిస్తున్నారు. కరోనా హయాంలో అమెరికాసహా ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతే ఆత్మ నిర్భర్ ప్యాకేజీతో భారత్ ను ఆర్థికంగా స్థిరంగా ఉంచిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. పేదలకు బ్యాంకు ఖాతాలు లేని పరిస్థితుల్లో 'జన్ ధన్ ఖాతా'లను జీరో బ్యాలెన్స్ తో ప్రారంభిస్తామని చెబితే ప్రతిపక్షాలన్నీ హేళన చేశాయి. ఈరోజు దేశంలో బ్యాంకు ఖాతా లేని ప్రతి ఒక్కరికి జన్ ధన్ ఖాతాను ప్రారంభించి నయాపైసా అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఒకనాడు నిత్యావసర వస్తువులు సహా అనేక వస్తువులను భారత్ దిగుమతి చేసుకునేది. మోదీ హయాంలో బియ్యం, నిత్యావసర వస్తువులుసహా అనేక ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి తీసుకొచ్చారు.




మన రాష్ట్రం విషయానికొస్తే... గత ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేయడంలో విఫలమైంది. పేపర్ లీకేజీలు, కాలయాపనతో నిరుద్యోగులకు అన్యాయం చేసింది. ఈ ప్రభుత్వంలో కూడా అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం వాటికి తావులేకుండా క్రమం తప్పకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోండి.

అంతేగాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రభాగాన నిలిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. గతంలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానంలో నిలిపారు. మరో మూడేళ్లలో 3వ స్థానానికి తీసుకువచ్చే దిశగా పనిచేస్తున్నారు. అట్లాగే భారత్ కు స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా అప్పటికి అమెరికా, చైనాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలన్నదే మోదీ ఆకాంక్ష. మోదీ కృషిలో మీరంతా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా.



# సంపాదకీయం..

## కెసిఆర్‌కు ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం ఉందా ?

రాజకీయాల్లో విమర్శలే కాదు..ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్‌ఎస్ ఉరఫ్ బిఆర్‌ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా..బిఆర్‌ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. తెలంగాణను అద్భుతంగా అభివృద్ది చేశామని చెబుతున్న బిఆర్‌ఎస్ నేతలు ఈ దబ్బాకొట్టుకునే విధానాన్ని మానుకోవాలి. ప్రధానంగా కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. అందులో కెసిఆర్ కుటుంబానికి ఎంత ముట్టిందనేది వారికి తెలుసు. అలాగే ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, సామాన్యుల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వేలాది ఎకరాలు అప్పనగా ఎందరికో కట్టబెట్టారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో పేదల భూములను, ఇళ్లను గుంజుకుని వారిని రోడ్డున పడేసి, కుక్కకు బొక్కేసినట్లు కొంత పడేశారు. వారు గౌరవంగా బతికేలా చేయలేదు. వారి ఉసురు తీసుకున్న తీరు ప్రజలందరికీ తెలుసు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. ఇకపోతే తాహతుకు మించి అప్పులు చేసి, అభివృద్ది చేశాని నమ్మించి, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. వీటికి సాక్ష్యాలు అక్కర్లేదు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. అన్నింటి కంటే ముఖ్యంగా తెలంగాణ ఏర్పడినపుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎట్లా అప్పుల పాలైందో కూడా తెలియజేయాలి. కనీసం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి ఎట్లా తన నాయకత్వంలో తీసుకెళ్లారో వివరించాలి. అంతేకాదు తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ముఖ్యమైన లక్ష్యాల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. తమ జేబులు నింపడానికి, తమ కుటుంబ నేతల కడుపు నింపడానికి జరిగిన ప్రాజెక్టుల అవినీతి మీద వివరణ ఇవ్వాలి. బిఆర్‌ఎస్ ఉత్థాన పతనాలు గుణపాఠ్ కావాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్‌ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్థ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్‌ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడదానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అండదదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కాని తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్‌ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది. దళితుణ్ణే ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పాడు. మాట తప్పడం అనేది అధికారంలోకి వచ్చాక నిత్యకృత్యంగా మారింది. తెలంగాణ పేగుబందాన్ని తెంపుకుని అధికారం కోసం జాతీయ రాజకీయాలంటూ కొత్త పోకడలకు పోయారు. ఉట్టికి ఎగలేనమ్మ..ఆకాశానికి ఎగిరిందన్న సామెత ను రుజువు చేశారు. తెలంగాణ అంతా బంగారం అయ్యిందన్న ప్రచారం మొదలు పెట్టారు. ధనిక రాష్‌టరం అన్నారు. రియల్ రంగంలో అడుగులు వేశారు. పార్టీ పేరును 'భారత రాష్ట్ర సమితి'గా మార్చుకొని దేశ రాజకీయాలవైపు అర్రులు చాచి, దారుణంగా విఫలమయ్యారు. ఇంత రాజకీయ దురాశ ఉంటే ప్రజలు మాత్రం వేరుగా ఎందుకు ఆలోచిస్తారు. అందుకే కర్రుకాల్చి వాతపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కకుండా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా వాతలు పెట్టారు. ఇవన్నీ ఆలోచన చేసుకుని ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏడాదిన్నర కాకుండానే కాంగ్రెస్ మీద అగ్గిమీద గుగ్గిలంలా లేస్తే..ప్రజలు గతాన్ని మరచి పోరు. తప్పిదానలు నెమరు వేసుకునే సమయమిది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ రాచరికపు పోకడలకు బీజం వేశారు. తనను కలవడమంటేనే...రాజును కలిసేంత అన్న తీరుతో వ్యవహరించారు. రాజును కలిసే డోర్లు మూసుకు పోయాయి. సిఎంను కలవాల్సిన పనేముందని యువరాజు ఆక్షేపించారు. ఉద్యమం ద్వారా పోరాడి సాధించుకున్న తెలంగాణ తన జాగీరు అన్నట్లుగా నిరంకుశ పోకడలకు పోయి ఇవాళ నీతుల చెబితే వినడానికి ప్రజలు సిద్దంగా లేరు. రజతోత్స సభలో తప్పులపై చర్చ చేయాలి. ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

# వేవ్స్ 2025

## ప్రపంచ సృజనాత్మక నాయకత్వం వైపు

# భారత్ ముందడుగు



**డాక్టర్ ఎల్. మురుగన్**

**- కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి**

రామాయణం, మహాభారతం వంటి కాలపరీక్షకు నిలిచిన ఇతిహాసాలతో తరతరాలను కట్టిపడేస్తూ కథ చెప్పే కళలో భారతదేశం ఎల్లప్పుడూ రాణిస్తూనే ఉంది. మన కథనాలు కేవలం కథలకే పరిమితం కాకుండా సాంస్కృతిక పునాదులుగా నిలిచాయి, ప్రపంచం పట్ల మన దృష్టిని, సృజనాత్మకతను వ్యక్తీకరించే విధానాన్ని తీర్చిదిద్దాయి. అలాగే తరతరాల కళాకారులకు, దార్శనికులకు స్ఫూర్తినిచ్చాయి. కథాకథనం పట్ల ఈ అంతర్లీన అభిరుచి ఒక శక్తివంతమైన సృజనాత్మక ఆకాంక్షగా మార్పు చెందింది. ఇది ఇప్పుడు భారతదేశాన్ని గ్లోబల్ మీడియా శక్తిగా తీర్చిదిద్దుతోంది.

2025 మే 1 నుంచి 4 వరకు జరిగే తొలి వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్) భారతదేశాన్ని ప్రపంచ సృజనాత్మకతకు కేంద్ర బిందువుగా నిలబెట్టనుంది. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జీ నాయకత్వంలో రూపొందించిన వేవ్స్ కార్యక్రమం- మీడియా, వినోద (ఎంఅండ్ఈ) రంగాన్ని పునర్నిర్వచించనున్నది. భారత మీడియా, వినోద పరిశ్రమ రూ. 2.7 ట్రిలియన్లకు చేరువలో ఉన్న ఈ దశలో- సృజనాత్మకత, నూతన ఆవిష్కరణ, పారిశ్రామిక అంశాల్లో నాయకత్వం వహించాలన్న మన సంకల్పానికి వేవ్స్ 2025 సంకేతంగా నిలుస్తోంది.

స్ట్రీమింగ్ సేవలు, సామాజిక మాధ్యమాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ద్వారా ప్రపంచం నలుమూలలకూ విస్తరిస్తూ, భారతదేశంలో కంటెంట్ సృష్టి... సంప్రదాయ మీడియా నుంచి డిజిటల్ మాధ్యమ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటూ వేగంగా మారిపోయింది. భారతదేశంలో విదేశీ చలనచిత్ర నిర్మాణానికి ప్రోత్సాహక ప్రణాళికలు, కోప్రొడక్షన్ ఒప్పందాలు, ఫిల్మ్ ఫెసిలిటేషన్ ఆఫీస్ (ఎఫ్ఎఫ్ఓ) వంటి ప్రభుత్వ కార్యక్రమాలు భారత్ ను ప్రపంచ సృష్టికర్తలకు మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా మారుస్తున్నాయి.

మీడియా, వినోద రంగాల ముఖచిత్రంలో మార్పు

భారత మీడియా, వినోద పరిశ్రమలో- వేవ్స్ 2025 సరికొత్త యుగ ప్రారంభాన్ని సూచిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆవిష్కర్తలు, విధాన నిర్ణేతలు, కళాకారులు, పరిశ్రమ నాయకులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ఈ శిఖరాగ్ర సదస్సు వినోదాన్ని సృష్టించే, పంపిణీ చేసే, ఆస్వాదించే విధానాలను పునర్నిర్వచించే సహకార పని వాతావరణాన్ని పెంపొందిస్తుంది.

వేవ్ఎక్స్ 2025, వేవ్స్ బజార్ వంటి కార్యక్రమాలు ఈ మార్పుకు కేంద్రబిందువుగా ఉన్నాయి. గేమింగ్, యానిమేషన్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఎక్స్ఆర్), జనరేటివ్ ఏఐ, తర్వాతి జనరేషన్ కంటెంట్ ప్లాట్ ఫామ్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో పనిచేస్తున్న అంకుర సంస్థలకు వేవ్ఎక్స్ 2025 శక్తిమంతం చేస్తోంది.

ఈ కార్యక్రమం స్టార్టప్‌లకు తమ ఆలోచనలను ప్రదర్శించేందుకు, మార్గదర్శకత్వం (మెంటర్‌షిప్) పొందేందుకు, అలాగే వెంచర్ క్యాపిటలిస్టులు, ప్రముఖ ఏంజెల్ ఇన్వెస్టర్లతో ద్వారా నిధులను సమీకరించుకునేందుకూ ఒక వేదికను సృష్టిస్తోంది. మరోవైపు, వేవ్స్ బజార్ - సృష్టికర్తలు, కొనుగోలుదారులు, విక్రేతలను అనుసంధానించేందుకు రూపొందించిన విలక్షణమైన ఈ-మార్కెట్‌ప్లేస్‌గా నిలుస్తోంది. సినిమా, టెలివిజన్, గేమింగ్, ప్రకటనల రంగాలు సహా వివిధ విభాగాలకు చెందిన 5,500 మందికి పైగా కొనుగోలుదారులు, 2,000 మందికి పైగా విక్రేతలు, 1,000 ప్రాజెక్టులు నమోదైన నేపథ్యంలో, వేవ్స్ బజార్ అనుసంధానం, అవకాశాల అన్వేషణ కోసం బలమైన వేదికగా మారింది. ఏఐ ఆధారిత మ్యాచ్‌మేకింగ్ వ్యవస్థ - ప్రాజెక్టులు, నిపుణులు సరైన భాగస్వాములను కనుగొనేలా చేస్తుంది. తద్వారా సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో ఆవిష్కరణలను, వృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఈ వేదికలు కేవలం ఈవెంట్ ప్రేరితమైనవి కావు ం ఇవి మీడియా, వినోద రంగంపై వేవ్స్ ముగిసిన తరువాత కూడా ప్రభావం చూపించే విప్లవాత్మక వ్యవస్థలు. ఇది భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో మరో మైలురాయిగా నిలవనుంది.

భారత యువతకు సువర్ణ వేదిక

భారతదేశ యువత మనకు లభించిన గొప్ప వరం. వేవ్స్ కార్యక్రమం ద్వారా నేటి యువత విస్తృతంగా లాభపడనుంది. మన యువత సగటు వయస్సు 29 ఏళ్లుగా ఉన్నందున ప్రపంచంలోనే భారత్ అత్యంత యువ దేశమే కాకుండా, సృజనాత్మకత, ఆవిష్కరణల్లో అత్యంత ఉత్సాహభరిత దేశంగా కూడా నిలుస్తోంది. వేవ్స్ 2025 యువత పై ప్రధానంగా దృష్టి సారించి నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల స్థాపన, అంతర్జాతీయ సహకారం కోసం మార్గాలను సృష్టిస్తోంది.

క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ ఈ నిబద్ధతకు ఒక ఉదాహరణ. 1,100 మందికి పైగా అంతర్జాతీయ భాగస్వాములతో సహా సుమారు 1,00,000 రిజిస్ట్రేషన్లతో, ఈ ఛాలెంజ్ తమ సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఉత్సాహంగా ఉన్న విభిన్న ప్రతిభావంతుల సమూహాన్ని ఆకర్షించింది. ఫైనలిస్టులు ఇప్పుడు క్రియేటోస్ఫియర్‌లో భాగమై, పరిశ్రమ నాయకులతో అనుసంధానం, మాస్టర్‌క్లాస్‌లలో పాల్గొనడం, గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందడం వంటి అపూర్వ అవకాశాలను పొందబోతున్నారు. నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకతకు అంతర్జాతీయ అత్యుత్తమ ప్రతిభా కేంద్రంగా... ఐఐసీటి సృజనాత్మకత, సాంకేతికత మధ్య గల అంతరాన్ని తగ్గిస్తూ, భారత యువతకు మీడియా, వినోద పరిశ్రమలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు కావాల్సిన నైపుణ్యాలను అందించనుంది.

సుస్థిర వృద్ధికి ప్రపంచ సహకారం

ఈ సదస్సులో గ్లోబల్ మీడియా డైలాగ్ కూడా ఉంటుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా నాయకులు, విధాన నిర్ణేతలు, కళాకారులు, పరిశ్రమ నిపుణులను అరుదైన స్థాయిలో ఒకచోట చేర్చనుంది. ఈ సంభాషణలు కేవలం చర్చలకే పరిమితం కావు. అంతర్జాతీయ సహకారం, నైతిక పద్ధతులు సృజనాత్మకత కోసం వ్యూహాలను అభివృద్ధి చేయడం వంటి వాటి కోసం ఉద్దేశించిన ఆచరణాత్మక కార్యక్రమం. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సీఈవోలూ, పారిశ్రామిక భాగస్వాములతో నిర్వహిస్తున్న సంభాషణలు రాబోయే సంవత్సరాల్లో భారతదేశానికి ప్రయోజనం చేకూర్చే ప్రభావవంతమైన భాగస్వామ్యాలకు దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

వికసిత్ భారత్ దిశగా దృష్టికోణం

వేవ్స్ 2025 కేవలం ఒక కార్యక్రమం కాదు ం ఇది సృజనాత్మకత, ఆవిష్కరణ రంగాలలో ప్రపంచానికి నాయకత్వం వహించే వికసిత భారతదేశం దార్శనికతను సాకారం చేసే దిశగా పడిన భారీ అడుగు. వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను అభివృద్ధి చేయడం, యువతను సాధికారికం చేయడం ద్వారా, వేవ్స్ 2025 భారతదేశాన్ని సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో సుస్థిర అభివృద్ధికి ప్రతిభా సామర్థ్య కేంద్రంగా మలుస్తోంది.

వేవ్స్ 2025 సృజనాత్మక రంగం అందించగల అనంతమైన అవకాశాల పునరుద్ధరణ. ఇది భారతదేశ అపూర్వమైన ప్రతిభను, సాంకేతిక నైపుణ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చూపించే ఒక గొప్ప అవకాశం. సంప్రదాయం, సాంకేతికత కలయిక ద్వారా ప్రపంచ సృజనాత్మక వ్యవస్థను తిరిగి నిర్వచించాలనే భారత్ దృక్కోణానికి వేవ్స్ 2025 ప్రతీకగా నిలుస్తోంది.

# పహల్గాం దాడితో మాకు సంబంధం లేదు

- **మేము ఆ ఘాతుకానికి పాల్పడలేదు**
- **తీవ్రనిరసనలతో నాలుక మడతేసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్**

**శ్రీనగర్,ఏప్రిల్26( వెలుతురు):** పహల్గాం దాడిపై కశ్మీర్‌లో నిరసనలు మిన్నంటాయి. టెర్రిస్టుల చర్యలపై ఇప్పుడు స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. తమ పొట్ట కొట్టారని, పచ్చిన కాశ్మీర్‌లో చిచ్చు పెట్టారని విమర్శలు చేస్తున్నారు. అమాయక టూరిస్టులను బలితీసుకోవడాన్ని కశ్మీర్ సమాజం ముక్త కంఠంతో ఖండించింది. ఈ నేపథ్యంలో లష్కరే తయ్యిబా అనుబంధంగా కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద బృందం 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఊహించని యూటర్న్ తీసుకుంది. పహల్గాం దాడి తామే చేశామని తొలుత ఘనంగా ప్రకటించిన టీఆర్ఎఫ్.. ఇప్పుడు తమకు ఆ దాడితో ఏమాత్రం సంబంధం లేదంటూ తాజాగా ప్లేటు ఫిరాయించింది. హ్యాకర్ల కారణంగా ఈ ప్రకటన విడుదలైందని, దీని వెనుక భారత సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఉండొచ్చని కూడా పేర్కొంది. పహల్గాం దాడిలో మా పాత్ర అసలేమీ లేదు. దీన్ని మాకు ఆపాదించడం తప్పే కాకుండా తొందర పాటు చర్య అవుతుంది. తొలి ప్రకటనపై మేము అంతర్గత ముదింపు నిర్వహించాము. మా డిజిటల్ వేదికలపై సైబర్ దాడితో ఈ ప్రకటన వెలువడిందని గుర్తించాము.

మా అనుమతి లేకుండా విడుదలైన ప్రకటన ఇది. సైబర్ దాడి ఎలా జరిగిందో తెలుసుకునేందుకు పూర్తిస్థాయి విచారణ ప్రారంభించాము. అయితే, ప్రాథమిక ఆధారాలు మాత్రం భారతీయ సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలవైపు చూపిస్తున్నాయని అంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ వాదనను బలపరిచేందుకు ఓ ఆడియో క్లిప్‌ను కూడా రిలీజ్ చేసింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టుల హత్యకు తామే కారణంటూ టీఆర్ఎఫ్ తొలుత గర్వంగా ప్రకటించుకున్న విషయం తెలిసిందే. దీంతో, కశ్మీర్ ప్రజల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. పాకిస్థాన్‌పై, పాక్ ప్రేరేపిత ఉగ్రమూకలపై స్థానికుల్లో ఆగ్రహం పెల్లుబికింది. 2023లో భారత ప్రభుత్వం టీఆర్ఎఫ్‌ను ఉపా చట్టం కింద ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

చొరబాట్లను ప్రోత్సహించడం, మిలిటెంట్లను చేర్చుకోవడం, పాక్ నుంచి ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారంటూ టీఆర్ఎఫ్‌ను టెర్రరిస్టు సంస్థగా ప్రకటించింది. మరోవైపు, పహల్గాం దాడి తరువాత ప్రపంచదేశాలు భారత్‌కు మద్దతు ప్రకటించాయి. భద్రతా మండలి కూడా ఈ దాడిని ముక్త కంఠంతో ఖండించింది. నిందితులకు శిక్ష పడాల్సిందేనంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ సింధూ నదీ ఒప్పందం నిలుపుదల చేయడంతో పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. రాబోయే నీటి ఎద్దడిని ఎలా తట్టుకోవాలో తెలీక అక్కడి నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. నీటిని ఆపడం యుద్ధ చర్యగా పరిగణిస్తామని చెబుతున్నారు.

**( ఆధ్యాత్మికం చింతన)**

## ధర్మరక్షణ మన శ్వాస కావాలి!



**తిరుమల,ఏప్రిల్26( వెలుతురు):** ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. ధర్మ రోణ అన్నది నిత్యం అలవాటు కావాలి. ఆచరణలోకి తేవాలి. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుంది. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు.అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.సత్పరుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.

# కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య...

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ....



**కూకట్ పల్లి ఏప్రిల్ 26 వెలుతురు:**
కాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అమానుషం అని, ఉగ్రదాడి జరిగిన సంఘటన తనను చాలా బాధ కలిగించినది అని, ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదని, పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ ఈ దుశ్చర్య సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు. మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదన్నారు. ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. సామాన్యులను, భారత సైనికులు, అధికారులను, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని అన్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ సభకు భారీగా తరలి రండి...

- కూకట్ పల్లి బి ఆర్ యస్ పార్టీ కో. ఆర్డినేటర్ సతీష్ అరోరా....



**కూకట్ పల్లి ఏప్రిల్ 26 వెలుతురు:**
తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీ ఆర్ ఎస్ జెండా(బీ ఆర్ ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రావాలని బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షాభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో తరలి తెలంగాణ రాష్ట్ర ప్రజల వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ "రజతోత్సవ సభ " కు కూకట్పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు, బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం...

- పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలి..
- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి ఏప్రిల్ 26 వెలుతురు:**
నేడు వరంగల్ ఎలుకతుర్తి క్రాస్ రోడ్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను జయప్రదం చేయాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పిలుపునిచ్చారు. శనివారం ఓ ప్రకటనలో కార్పొరేటర్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ లలో పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్, హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎర్రవెల్లి సతీష్ రావు, మల్లారెడ్డి, రామకృష్ణ, పి. శ్రీకాంత్ ముదిరాజ్, బిఎస్ఎన్ఎల్ కిరణ్ యాదవ్, గోపు శ్రీనివాస్, రోజా, అల్లావుద్దీన్ పటేల్, శ్రీకాంత్ యాదవ్, నక్క శ్రీనివాస్, కలీం, సంజీవరెడ్డి, సుబ్బరాజు, తదితరులు కలిసి నియోజకవర్గము నుండి సుమారు 5000 మంది 100 బస్సులు 200 వెహికల్స్ లో వెళ్లడానికి భారీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉద్యమకారులు సీనియర్ నాయకులు కేసీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు కూడా వచ్చి 25 వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంలో సభకు భారీగా పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జయప్రదం చేయాలి

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 26 :**
మండల పరిధిలో ఆదివారం రోజు వరంగల్లో జరగబోయే మన భారత రాష్ట్ర సమితి పార్టీ రజితోత్సవసభ జయప్రదం చేయాలని చౌటుప్పల మండల ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అణిచివేత వేయబడుతున్న మన తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు 27 ఏప్రిల్ 2001 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి ఎన్నో ఉద్యమాలు నడిపించి కేంద్ర ప్రభుత్వాన్ని మెడలువంచి 2014లో ప్రత్యేక తెలంగాణ కెసిఆర్ సారధ్యంలో సాధించుకున్నాం ఏర్పడిన బంగారు తెలంగాణ కావాలని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణని అన్ని రంగాలలో దేశంలోనే అగ్ర బాగాన నిలిపిన ఘనత కేసిఆర్ ది కానీ నేడు ఆచరణ కానీ హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు 15 నెలలు అయినా కూడా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో విఫలం చేస్తూ అధికారం అంటే అవినీతి అనే చందంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో దివాలా తీస్తుంది కావున ప్రజలందరినీ మేల్కొని మళ్లీ సారీ రావాలి కేసీఆర్



కావాలి అంటూ గ్రామ గ్రామాన రేపు ఉదయం 9 గంటలకు పార్టీ జెండాలను ఎగురవేసి బస్సులలో ప్రజలు ఉవ్వెత్తున బయలుదేరి వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవసభ జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, యాట యోగానందం, మాజీ కౌన్సిలర్ తాడూరి పరమేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, తోర్పునూరి మల్లేష్ గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పెద్దింటి చంద్రారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, పబతి ఆంజనేయులు గౌడ్, చీమకండ్ల కిష్టయ్య, సమిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సుర్వి విజయ్ గౌడ్, మాచర్ల కృష్ణ, కడగంచి చలమందరాజు, అనిల్ యాదవ్, బత్తుల సింహాచలం, కంకల కృష్ణ,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుంది.

- మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 26**



మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన బిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్. ఎల్కతుర్తిలో జరగబోతున్న రజతోత్సవ సభ చరిత్రలో నిలిచి పోతుందని,ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి తెలంగాణాను సాధించారని,రజతోత్సవ సభ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమవు తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందని, పార్టీలకు అతీతంగా సభకు వచ్చేందుకు ప్రజలు కదం తొక్కుతున్నారని, దాన్ని కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు. ఎల్కతుర్తిలో సభలో కేసీఆర్ మాటలు వినేందుకు యావత్ తెలంగాణ ప్రజలు స్వచ్చందంగా,తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ విజయం తథ్యంమని ఈ వరంగల్ సభలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తారని రెండు పర్యాయాలు సీఎంగా ఉన్న కేసీఆర్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపాడనీ మండల కేంద్రం నుండి అన్ని గ్రామాలలోని పార్టీ శ్రేణులు అందరూ భారీ ఎత్తున వరంగల్ సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ కోరారు.

## కాశ్మీర్ ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఎం కొవ్వత్తుల ప్రదర్శన



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 26**
కాశ్మీర్ పహాలగన్ లో యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ మునిపంపులలో, సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో, అమరులకు నివాళులర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కాశ్మీర్ లో భారతీయులపై కాల్పులు జరిపి ఉగ్రదాడి జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని.మతం పేరుతో మారణాహొమం చేస్తున్న ఉగ్రవాదాన్ని దేశ ప్రజలంతా సంఘటీతంగా తిప్పి కొట్టాలని అన్నారు.దాడిపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు.దేశ భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,జంపాల అండాలు ల్,శాఖ కార్యదర్శి నోముల రమేష్, నాయకులు బూడిద బిక్షం,పులిపలుపుల నాగార్జున,కుక్కడుపు స్వామీ, అప్పం సురేందర్, శిరీషాల యాదగిరి, జోగుల ధనలక్ష్మి,తాళ్లపల్లి హేమలత, ఎడ్ల ధనమ్మ, బొడ్డుపల్లి సంధ్య,పోగుల ఉపేందర్,బత్తిని సందీప్,బూడిద మధు, పల్లె బాలకృష్ణ, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు పట్టాభిషేకం గోడపత్రిక ఆవిష్కరణ చేసిన కె నరేందర్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు భాష అంతర్జాతీయ భాషా సదస్సు మరియు కవి సమ్మేళనం మే 8వ తేదీ 2025 నాడు త్యాగరాయ గానసభ చిక్కడపల్లి హైదరాబాద్ నందు జరిగే తెలుగు భాషకు పట్టాభిషేకం అనే కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను కె నరేందర్ రెడ్డి గారిచే ఆవిష్కరింపబడింది. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న భాషావేతలు తెలుగు భాషా అభిమానులు కవులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలుగు భాష చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడేసాబ్, ప్రధాన కార్యదర్శి డా.ఎడ్ల కల్లేష్, ఉపాధ్యక్షులు కర్చర్ల సత్యనారాయణ, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# జమ్మూ కాశ్మీర్లో ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ చేపట్టిన సుల్తానాబాద్ బంద్ సంపూర్ణం...

- మతం పేరుతో మారణ హెూమం సృష్టించాలనుకోవడం మూర?త్వం..
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్...








**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 26:**
జమ్మూ కాశ్మీర్ పహాల్గాం లో ఉగ్రమూకల దాడిని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు చేపట్టిన సుల్తానాబాద్ బంద్ సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్తులు , అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సుల్తానాబాద్ బంద్ కు సహకరించి విజయవంతం చేశారు. బంద్ ప్రోగ్రాంలో పాల్గొన్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం మూర?త్వం అన్నారు. పర్యాటకులను, సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామ నుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్ర మూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోనూ ఉద్రేకాన్ని రగిలించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను, దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని చెప్పారు . ఉగ్ర మూకల దాడి ఇదొక క్రూరమైన , హేయమైన , అమానవీయమైన చర్య అని పేర్కొన్నారు. మతం పేరుతో దాడులకు తెగ బడిన ఉగ్రమూకల చెడ్డ ఉద్దేశాలు ఎప్పటికీ విజయవంతం కాలేవన్నారు. ఉగ్రమూకల రియాక్షన్ కు భారత ప్రభుత్వం సరైన సమాధానం చెప్పే పనిలో ఉందనీ, ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉగ్రవాదులు ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరని , భారతదేశం ఎవరికి తలవంచదని, ధైర్యంగా నిలుస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఉగ్రదాడులను ఖండించాలని, దేశం కోసం ఏకతాటిపై ఉండాలని, జరగబోయే ఎలాంటి పరిణామాల కైనా , కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.

# గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం

## ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గిరిజన విద్యార్థులకు అపూర్వ అవకాశం




**మెదక్ జిల్లా వెలుతురు ఏప్రిల్ 26:**
సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలలో గల గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని మెదక్ జిల్లా కౌడిపల్లి గిరిజన సంక్షేమ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సిహెచ్. ఫణికుమార్ గారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద కంచర్లలో గోపాల్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల భవనంలో పురుషుల డిగ్రీ కళాశాల కొనసాగుతోంది. అలాగే కామారెడ్డి జిల్లా సరంపల్లి ఎక్స్ రోడ్‌లో మరో గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాల కొనసాగుతున్నది అని అన్నారు.

అడ్మిషన్ వివరాలు:
పెద కంచర్ల డిగ్రీ కళాశాల (సంగారెడ్డి):
కోర్సులు: B.Sc (MPC, MPCS, BZC, Data Science), B.Com (General)
కామారెడ్డి డిగ్రీ కళాశాల:
కోర్సులు: B.A, B.Com (CA), B.Sc (BZC, MPCS)
మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గిరిజన విద్యార్థులతో పాటు ఎస్సీ, బీసీ, అనాథ విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని సూచించారు.
ప్రత్యేక సదుపాయాలు:
ఉచిత భోజనం, వసతి
ఉచిత విద్య, యూనిఫామ్
ఉచిత ఎగ్జామినేషన్ ఫీజు
దరఖాస్తు విధానం:
ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా https://ttwrdcs.ac.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
దరఖాస్తుదారులు నేరుగా ఆయా కళాశాలలను సంప్రదించవచ్చు.
సంప్రదించవలసిన నెంబర్లు:
సంగారెడ్డి (పెదకంచెర్ల) డిగ్రీ కళాశాల: 9494824692, 8008070959
కామారెడ్డి డిగ్రీ కళాశాల: 7901097707, 8500400635



27 రోజున కెసిఆర్ బహిరంగ సభ ను జయప్రదం చేయాలనీ మునుగోడు మండలం, కొరటికల్ గ్రామంలో వాల్ పోస్టర్ ను గోడ కు అతికిస్తున్న బిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయితగోని లాల్ బహదూర్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు

**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 26:**

# కీ.శే. రావుల గుబ్బడయ్య దిశ దినకర్మ కు హాజరైన భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, నిట్టు శ్రీశైలం



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 26:**
శనివారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోల్ వాస్తవ్యులు భారతీయ జనతా పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్ గారి, తండ్రి కీ.శే. రావుల గుబ్బడయ్య దిశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల ఏసి నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారికి మనోధైర్యాన్ని కల్పించిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నిట్టు శ్రీశైలం. బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు. రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి దొండ రమణారెడ్డి. ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి. జి సత్యనారాయణ. బూత్ అధ్యక్షులు అర్జున్. ఉడుగుల విజయ్ గౌడ్. కసరమోని నవీన్ యాదవ్. బిజెపి నాయకులు కొంగర శ్రీనివాస్. జంపాల రవి. తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు గా పిట్టల కళావతి



**తూప్రాన్, వెలుతురు ఏప్రిల్,26:**
అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ (ఐహెచ్ఆర్ఎఫ్) ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ సంస్థలు మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా పిట్టల కళావతి నియామకం అయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్ వైష్ణవి హెూటల్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మానవ హక్కుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు మరియు హైకోర్టు న్యాయవాది కొంగర అనిల్ కుమార్ చేతుల మీదుగా పిట్టల కళావతి గారిని మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా(ఐహెచ్ఆర్ఎఫ్) ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ సంస్థలో నియమితులైనట్లు జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పిట్టల కళావతి తాను చేస్తున్న ప్రజా సేవలో మానవ హక్కులపై పనిచేస్తున్న విధానమును సామాజిక సేవను గుర్తించి మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు గురుకుల నరసింహులు, మెదక్ జిల్లా బృందము మరియు రాష్ట్ర కార్యవర్గము పుచ్చల రాంబాబు, మహారాజు అంజలి, రమేష్ కుమార్, మరియు జాతీయ కమిటీ రాష్ట్ర కమిటీ తదితర బృందం నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి

- తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ



**వెలుతురు తుర్కయంజాల్ ఏప్రిల్ 26:**
వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్ పార్టీని మించిన రాజకీయ పార్టీ లేదనన్నారు .సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు మేధావులు ప్రజలు ఎంతగానో ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రజలు అభిమానులు బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ఆధ్వర్యంలో ఉగ్రదాడి ఘటనలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 26 :**
పట్టణ పరిధిలో శనివారం రోజు మతం మత్తులో పహల్ గావ్ లో 28 మంది టూరిస్టను చంపిన ఉగ్రవాదులను తీవ్రంగా శిక్షించాలని చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని చౌటుప్పల్ బస్టాండ్ నుండి తంగడపల్లి చౌరస్తా వరకు జాతీయ రహదారిపై ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్ల మండల అధ్యక్షుడు తోర్పునూరి సాయిలు ఆధ్వర్యంలో కొవ్వతులతో ర్యాలీ నిర్వహించిన ఫోటోగ్రాఫర్ మరియు వీడియో గ్రాఫర్స్ సభ్యులు మాట్లాడుతూ ఇటువంటి చర్యలు మరోసారి పునరవృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, యాదాద్రి భువనగిరి ఫోటోగ్రఫీ జిల్లా ఉపాధ్యక్షులు యజ్ఞమాచారి, జిల్లా సహాయ కార్యదర్శి కాటంరాజు గౌడ్, మండల కోశాధికారి వనం రుషి, మండల సహాయ కార్యదర్శి రోషన్న గారి రాఘవేంద్ర గౌడ్, TV5 రిపోర్టర్ మల్లేష్ గౌడ్, ఉడుగు రమేష్ గౌడ్, కందగట్ల కృష్ణ, మెట్టు రామచంద్రారెడ్డి, కత్తుల రవి, బొడిగె ప్రభాకర్, కత్తుల ప్రవీణ్, ఇటుక మల్ల మహేందర్, నల్లంకి మహేష్, లక్కు సతీష్, శ్రీ వాసు బాబా, మధు, శివ డ్రోన్ శివకుమార్ చారి, దేశగోని రాజు, పల్లెర్ల సుజిక్, చేకూరి రాజు, చిరుగుళ్ళ నవీన్, రుద్ర సంతోష్, తీరందాసు రమేష్, బోయ సంపత్, చెరుకు పవన్, బుంగ వంశీ, పందు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చండూరు వెలుతురు ఏప్రిల్ 26:**
శనివారం రోజున చండూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా త్రీఫేస్ కరెంటు లేక ఇబ్బంది పడుతున్న పద్మశాలి మగ్గం నేస్తున్న వారికి మన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో లో వోల్టేజ్ ప్రాబ్లం లేకుండా వారికి మగ్గం నేర్చుకోవడానికి ఇబ్బంది లేకుండా త్రీఫేస్ కరెంటు ని ఈరోజు పొందడం జరిగింది కృతజ్ఞతగా కాలనీవాసులంతా మన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, చండూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచులు కల్వికొండ జనార్ధన్ నల్లగంటి మల్లేశం, కల్లిట్ల మారయ్య, రామ్మూర్తి, బూతరాజు వేణు, బెల్లంకొండ శేఖర్ గందూరి జనార్ధన్ భూతరాజు దశరథ, ఇరిగి వెంకటేశం, గంజి వెంకటేశం, మహిళా అధ్యక్షురాళ్ళు గండు రమాదేవి, పల్లవి, కాలనీలోని ప్రతి మగ్గం యజమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# గ్రూప్-1 ఫలితాలపై ఆరోపణలు ఖండిస్తున్నాం

- బిఆర్ఎస్ హయాంలో పరీక్షలు లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- అత్యంత పారదర్శంగా వ్యవారించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- ఐఏఎస్ గా నిజాయితీగా ప్రజల కోసం పని చేసిన బుర్ర వెంకటేశం
- 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేయడం దేశంలో ఎక్కడా లేదు
- చైర్మన్ బుర్ర వెంకటేశంపై విమర్శలు చేయడం సరికాదు
- నిరుద్యోగ పక్షపతిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఒక్క ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ జరిగింది
- ప్రిలిమ్స్ కూడా రాయని కొందరు గ్రూప్-1 పలితాలపై విమర్శలు
- గ్రూప్-1 రద్దు చేయాలని రాజకీయ కుట్రలు చేస్తున్న బిఆర్ఎస్
- ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెసిడెంట్ సగరపు ప్రసాద్



**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 26:**
గ్రూప్-1ఫలితాలపై ఆరోపణలు ఖండిస్తున్నామని ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెసిడెంట్ సగరపు ప్రసాద్ అన్నారు. 13 ఏళ్ల తరువాత తెలంగాణ లో గ్రూప్-1 పరీక్ష పలితాలు పారదర్శంగా వచ్చాయని, బిఆర్ఎస్ హయాంలో పరీక్షలు లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని మండిపడ్డారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అత్యంత పారదర్శంగా వ్యవారించారు. బుర్ర వెంకటేశం ఐఏఎస్ గా నిజాయితీగా ప్రజల కోసం పని చేశారని అన్నారు. నిరుద్యోగ యువత రాజకీయ ఉబిలో పడకుండా పరీక్షలు సిద్ధం కావాలి అన్నారు. 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేయడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. చైర్మన్ బుర్ర వెంకటేశంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ పక్షపతిగా ఉన్నారని అన్నారు. ఒక్క ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ జరిగిందని అన్నారు. గ్రూప్-1 పలితాలపై కొందరు ప్రిలిమ్స్ కూడా రాయని వారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రూప్-1 రద్దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా కుట్ర చేస్తోందని ఆరోపించారు.

# తెలుగు భాషకు పట్టాభిషేకం గోడపత్రికను ఆవిష్కరించిన రాచాల



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవం సందర్భంగా "తెలుగు భాష అంతర్జాతీయ సదస్సు మరియు కవి సమ్మేళనం" మే 8వ తేదీ 2025 నాడు త్యాగరాయ గానసభ చిక్కడపల్లి, హైదరాబాద్ నందు జరిగే తెలుగు భాషకు పట్టాభిషేకం అనే కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను శనివారం బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారిచే ఆవిష్కరింపబడింది. ఈ సందర్భంగా రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు భాషా చైతన్య సమితి వారు "తెలుగు భాషకు పట్టాభిషేకం" అనే కార్యక్రమం తెలంగాణలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న భాషావేత్తలు తెలుగు భాషా అభిమానులు కవులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడేసాబ్, ప్రధాన కార్యదర్శి డా.ఎడ్ల కల్లేష్, ఉపాధ్యక్షులు కర్చర్ల సత్యనారాయణ, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వరంగల్ సభకు 25 అంబాసిడర్ కార్లతో ర్యాలీ

- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఏప్రిల్26( వెలుతురు):**
బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో శేరిలింగంపల్లి నుండి వరంగల్ ఎల్కతుర్తికి 25 అంబాసిడర్ కార్లు బయల్దేరాయి. ఈ అంబాసిడర్ కార్ల శ్రేణిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా, వినూత్నంగా 25 అంబాసిడర్ కార్లను గులాబీ రంగుతో ఆకర్షణీయంగా ఏర్పాటు- చేసిన శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్‌ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు అయినటు- వంటి అంబాసిడర్ కారును గులాబీమయం చేసి.. 25 కార్లతో ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరిన రవి యాదవ్‌కు కవిత శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద రవి యాదవ్ చూపిస్తున్న ప్రేమ, ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నానని కవిత పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 26 :**
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో డైరెక్టర్లు అందరూ కలిసి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ కలసి మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం నూతనంగా వాటర్ ట్యాంక్, బోర్ వేల్, నూతన సిసి నిర్మాణం, సీసీ రిపేరు, నూతన కార్యాలయ భవన నిర్మాణం మంజూరు చేయించాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
సంగారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రిని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవితా దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని మాతా శిశు విభాగంతో సహా జనరల్ వార్డును సందర్శించారు. వైద్య సేవలు, వైద్యుల పనితీరుపై పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యసేవల పై పేషెంట్లు సంతృప్తి వ్యక్తం చేశారని, వైద్యులు సమయపాలన పాటించాలని కోరినట్లు జడ్జి చెప్పారు. ఆస్పత్రిలోని టాయిలెట్లు, ఇతర విభాగాలను మరింత శుభ్రంగా ఉంచాలని సూచించినట్లు జడ్జి చెప్పారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

## మాజీ సీఎం కెసిఆర్ ముందు చూపుతోనే గురుకులాలు

- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందుచూపుతో తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు టెంరీస్లను ప్రారంభించి విద్యార్థులకు కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించారని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. శనివారం జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల ఇంటర్మీడియట్లో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించిన జహీరాబాద్ మండల పరిధిలోని టెంరిస్ అల్గోల్, బూచినెల్లి, హొతి కె లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాలలోని విద్యార్థులకు అభినందించి పూలమాల, శాలువకప్పి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి మార్కులు సాధించిన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు తులసీదాస్ గుప్తా, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, అలీ, జాఫర్ అలీ, మహమ్మద్ జావేద్, హౌసింగ్ బోర్డ్ గురుకుల కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేద విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ

- ఉగ్రదాడిని ఖండించిన మహామండలేశ్వర్



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మహామండలేశ్వర పీఠం, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. శనివారం సాయంత్రం దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ఆవరణలో దాడిలో అమరులైన వారికి నివాళిగా వేద పాఠశాల విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దాడిలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, రాచయ్య స్వామి, నందిని శ్రీ మాత, శ్రీపాద స్వామి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 29న మెగా జాబ్ ఫెయిర్

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముహమ్మద్ అస్లాం ఫరూఖీ..




**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 29న మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముహమ్మద్ అస్లాం ఫరూఖీ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం....ఏప్రిల్ 29 మంగళవారం ఉదయం 10:00 గంటలకు LAKSH ఫౌండేషన్ సహకారంతో కళాశాలలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించబడుతుంది. ఈ జాబ్ ఫెయిర్‌లో, ఎం ఆర్ ఎఫ్ , ముతూట్ ఫైనాన్స్, ఎంఎస్ఎన్ లాబొరేటరీస్, టీమ్ లీజ్, పేటీఎం వంటి అనేక పెద్ద కంపెనీల హెచ్ ఆర్ మేనేజర్లు అర్హులైన యువతను ఇంటర్వ్యూ చేసి వారికి ఐదు వందలకు పైగా ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలను అందిస్తారు. ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు లేదా డిగ్రీ అభ్యర్థులు ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొనవచ్చు అని తెలిపారు. మెగా జాబ్ ఫెయిర్ లో పాల్గొనే యువత తమ బయోడేటా, విద్యా సర్టిఫికెట్ల కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఛాయాచిత్రాలను తీసుకెళ్లాలన్నారు. జాబ్ ఫెయిర్‌లో రిజిస్ట్రేషన్ కోసం విద్యార్థి సంఘాలకు QR కోడ్‌లను అందిస్తున్నారు. జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు, జహీరాబాద్, సంగారెడ్డి, కోహిర్ నారాయణ్ ఖేడ్, సదాశివ్‌పేట, ఇతర ప్రాంతాల విద్యార్థులు ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు విద్యార్థులు 9959845076 మిస్టర్ సుమన్‌ను సంప్రదించవచ్చు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముహమ్మద్ అస్లాం ఫారూఖీ, కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ లెక్చరర్లు నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ దండే విట్టల్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**
ఏజెన్సీ ప్రాంతంలో గీత వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న గీత కార్మికుల సమస్యలను తెలంగాణ శాసనమండలిలో ప్రస్తావించడం జరిగిందని ఎమ్మెల్సీ దండె విట్టల్ పేర్కొన్నారు. భూ భారతి ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం తిర్యాని మండల గౌడ కులస్తుల ఆహ్వానం మేరకు మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తుల బాధలు తనకు తెలుసునని పేర్కొన్నారు. గౌడ కులస్తుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉండడంతో ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తుల సమస్యల పరిష్కారాన్ని మార్గం దొరుకుతుందని పేర్కొన్నారు. గౌడ కులస్తుల వెన్నంటే ఉండి అవసరమైతే ముఖ్యమంత్రి వద్దకు వెళ్లిన వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ సహాయ సహకారాలతో గుడి అభివృద్ధి కోసం పరారీ గోడ తో పాటు గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఎమ్మెల్సీ దండేవిట్టలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వప్రసాద్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మొక్కు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, గౌడ సంఘం నాయకులు పెరుమండ్ల లచ్చ గౌడ్, గౌడ కులస్తులు గుర్రపు బాపు, తీగల నరస గౌడ్, గున్నాల సత్య గౌడ్, పెరుమండ్ల బాలేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోకు దెబ్బ నాయకులు గౌడ యువజన సంఘం తదితరులు పాల్గొన్నారు.

## భూమి హక్కులకు భూభారతితో భద్రత

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**
తిర్యాణి మండల కేంద్రంలోని నెలకొన్న భూ సమస్యలు సత్వరమే పరిష్కరించి భూములపై హక్కులు కల్పిస్తుందని కొమరం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో జరిగిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ దండే విటల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల కోసం కోర్టులను ఆశ్రయించకుండా రెవెన్యూ ఆఫీసర్ల పరిధిలో నే పరిష్కారం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో 3 జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేశారని, జిల్లాలో ఒక మండలంలో క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల్లో అప్పీల్ చేసుకోవచ్చన్నారు. రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు భూభారతి చట్టం ద్వారా లభిస్తుందని తెలిపారు. సమావేశానికి హాజరైన రైతుల సమస్యలను అడిగి సమాధానాలు చెప్పారు. సమావేశంలో డి ఆర్ డి ఓ లోకేష్ కుమార్, మండల స్పెషలాఫీ డిటిడిఓ రమాదేవి, చైర్మన్ చుంచు శ్రీనివాస్, అగ్రికల్చర్ ఏవో వినయ్, తహసీల్దార్ పల్లెర్ల సూర్య ప్రకాష్, ఎంపీడీవో వేముల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాదరావు, జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు చిత్తారు సాగర్, ఆదివాసీ సంఘ నాయకులు, రైతులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే ఇవ్వాలి

జైపూర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు దూట రాజ్ కుమార్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**
జైపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో తప్పకుండా అర్హులకే ఇండ్లను కేటాయించాలని కోరుతూ శనివారం రోజున జైపూర్ మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో కి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ మండలంలోని బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీలలో గ్రామపంచాయతీ సిబ్బంది పేర్లు ఉద్యోగస్తుల పేర్లు కాంగ్రెస్ బడా నాయకుల పేర్లు ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందని. ఇండ్ల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకులకే ఎక్కువ మొత్తం ఇండ్లు కేటాయించినట్టు తమ వద్ద సమాచారం ఉందని తెలియజేశారు 10 ఏళ్ల తర్వాత ఇందిరమ్మ ఇండ్ల రావడంతో గ్రామాలలో పేద నిరుపేద మహిళలు ఒంటరి స్త్రీలు వికలాంగులు చాలామంది ఇల్లు లేక ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని అటువంటి వారికి ఇల్లు ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు మాత్రమే తమ పేర్లు రాసుకొని ఇండ్లు తీసుకునే విధంగా ఉన్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు బడుగు బలహీన వర్గాలకు ఒంటరి స్త్రీలకు పేదవారికి ఇండ్లు కేటాయించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని తెలియజేశారు రానున్న రోజుల్లో అర్హులకు ఇండ్లు రాకుంటే భారీ ఎత్తున మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షుడు తిరుపతి గౌడ్. నేతకాని సంఘం మండల అధ్యక్షుడు మొగిలి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాము ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## చలో ఎల్కతుర్తి సభకు ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలి

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ అథర్..

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**



2023 ఎన్నికల అనంతరం రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన అంశాన్ని నేటి సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకం ముందు ఉంచబోతున్న సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి రాష్ట్రనికి కేసీఆర్ నాయకత్వమే రామరక్ష అని పిడికిలి బిగించి చాటి చెబుదామని కోహిర్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ అథర్ అన్నారు. ఈ సందర్భంగా నాయకులు సయ్యద్ అథర్ మాట్లాడుతూ నేడు వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న భారీ బహిరంగ సభలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రనికి బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనే శ్రేయస్కరం అని ప్రజలకు అర్థం అయ్యేలా వివరించనున్న కేసీఆర్ గారి దర్శనికతను మరోసారి అవసరం అని బహిరంగ సభ ద్వారా తెలుసుకుందామని సీనియర్ నాయకులు అన్నారు.

## బాధిత కుటుంభ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ దండే విటల్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**
తిర్యాణి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు జువ్వాజీ అనిల్ గౌడ్, అత్తమ్మ మంతెన మల్లక్క ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్, జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, శనివారం మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి మల్లక్క చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంభ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు, మల్లక్క ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, పెరుమళ్ళ వెంకటేశం గౌడ్, బొల్లం శంకర్, బుద్దె విజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడగల అమర్, యూత్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, బొల్లం సురేష్, చుంచు బాపు రావు, అన్నం వెంకటేష్, తదితర కార్యకర్తలు వున్నారు

## భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- కిష్టపూర్ వద్ద ఎగ్జిట్ ఇవ్వాలి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**
జైపూర్ మండల్ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే 163 భూ నిర్వాసితులకు హియరింగ్ సందర్భంగా కలెక్టర్ ని కలవడం జరిగిందన్నారు. భూ నిర్వాసిత రైతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కిష్టాపూర్ బంకు దగ్గర ఎగ్జిట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కి రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగింది ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని రైతులు తెలుపారు అదేవిధంగా భూ నిర్వాసిత రైతులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం మా భూములను సైతం హైవే రోడ్డుకు ఇవ్వడం జరిగిందని మాకు ఉన్న ఉపాధి కోల్పోయమని కుటుంబం గడవడం కష్టం అవుతుంది అని రోడ్డు పనులలో భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కచ్చితంగా కల్పించాలి కోరారు భూ నిర్వాసిత రైతులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వేరే కాడి నుండి మనుషులను తీసుకొచ్చుకుని పనులు నడిపిస్తే కచ్చితంగా కాంట్రాక్టు పనులు ఆప్తామని భూ నిర్వాసిత రైతులు తెలిపారు కీష్టపూర్ దగ్గర ఎగ్జిట్ ఇవ్వడం వలన పెద్దపెల్లి జిల్లా మంచిర్యాల జిల్లా ప్రజలకు వాణిజ్య అవసరాలకు అన్ని విధాలుగా బావుంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో సుందిల్ల మల్లేష్, తుమ్మనపెల్లి రామరావు, కాటుకూరి రాంరెడ్డి, చందుపట్ల జనార్ధన్ రెడ్డి, తోడుపూనురి కృష్ణ మూర్తి, బుర్ర భూమయ్య రాజశ్రీ ప్రభాకర్, జాడి రాజరాం, మాధడి సాగర్ రెడ్డి దండ కృష్ణారెడ్డి, జాడి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్లో పాకిస్తాన్ ప్రేమికులను అరెస్ట్ చేయాలని ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ :**
బిజెపి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో పాకిస్తాన్ ప్రేమికుడిని అరెస్టు చేసి పాకిస్తాన్ పంపించాలని దేశ భద్రతకు సంబంధించిన విషయాలలో అనుచిత వ్యాఖ్యలు చేసే ఇలాంటి



వారిని ఉపేక్షించొద్దని, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇకనుండి భారత్ పైన భారత రక్షకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎవరిని వదిలిపెట్టకుండా అరెస్టు చేసి జైల్లో వేయాలని పోలీస్ ఇన్స్పెక్టర్ ని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కట్ట కృష్ణ, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, తడక సురేఖ, శేఖర్ గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వారం రోజుల్లో తాళ్ల రాంపూర్ గీత కార్మికుల సమస్య పరిష్కారం చేస్తాము.

- ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ హామీ



**ఆర్మూర్ వెలుతురు ఏప్రిల్ 26:**
తాళ్ల రాంపూర్ లో గీత కార్మికుల సాంఘిక పరిష్కరణ, గుడిలో నుండి గౌడ మహిళలను గెంటి వేయడం, ఈత చెట్లు తగులబెట్టిన వారిపై చర్య గురించి 25 వ తేదీన కల్లుగీత కార్మిక సంఘం మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్మూర్ ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ గీత కార్మికుల పక్షాన 4 డిమాండ్స్ వారికి తెలిపారు.

1.గీత కార్మికులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి. వీడీసీ లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని

2. గౌడ మహిళలను గుడిలోకి గౌరవ ప్రదంగా ఆహ్వానించాలని

3. ఈత చెట్లను తగులబెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వారికి 2 కోట్లు నష్టపరిహారం ఇప్పించాలని

4. విడిసి కమిటీని నిషేధించాలని తెలుపగా వారు మాట్లాడుతూ మీరు చెప్పినవన్ని వాస్తవాలే అన్నారు.తప్పకుండా ఈ వారంలో పరిష్కరిస్తామన్నారు. సాంఘిక బహిష్కరణ చట్ట ప్రకారం నేరమని అన్నారు. గీత కార్మికులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య మరియు సీపీఎం నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, ఆర్మూరు మండల కార్యదర్శి వెంకటేష్,(సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పెద్ది వెంకట్ రాములు, జిల్లా నాయకులు కోయడి నర్సింహులు గౌడ్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇ.సాయిలు. తదితరులు పాల్గొన్నారు.

## దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

- 16నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు
- ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్



**హైదరాబాద్, ఏప్రిల్ 26( వెలుతురు):**
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

## మే 4వ తేదీన జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26**
జిల్లాలో మే 4వ తేదీన నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న నీట్ పరీక్షకు 1 వేయి 204 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఇందుకు గాను జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల-మంచిర్యాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల-రాజీవ్ నగర్, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంల నుండి సాయంత్రం 5 గంల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144, 163 సెక్షన్లు అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున ఉదయం 9 గం?ల లోపు ప్రశ్నాపత్రాలు కంట్రోల్ రూమ్లో ఉంచాలని, నీట్ పరీక్ష విషయాలకు సంబంధించి ఎలాంటి పరిజ్ఞానం లేని ఇన్విజిలేటర్లను నియమించాలని, తదనుగుణంగా ఇన్విజిలేటర్ల జాబితా రూపొందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి అభ్యర్థిని పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మహిళా అభ్యర్థుల పరిశీలన కొరకు మహిళా సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం. ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 4 పరీక్షా కేంద్రాలలో ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక ముఖ్య పర్యవేక్షకుడు, పాలనా విభాగం నుండి ఒక నోడల్ అధికారి, పోలీసుశాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ. ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. అధికారులు బస్సులు నడిపించాలని, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా పరీక్షా కేంద్రంలోనికి ఎవరికి అనుమతి ఉండదని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో వీల్చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ప్రసాద్, వైద్య-ఆరోగ్యశాఖ, రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను భూ భారతితో సులభతరంగా పరిష్కారం

**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 26( వెలుతురు):**
భూ సమస్యలను మండల, డివిజన్ స్థాయిలలో చాలా సులభతరంగా పరిష్కరించాలని ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి షాద్ నగర్ నియోజక వర్గం కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో, నందిగామ లోని ప్రిన్స్ ప్యాలెస్ నందు నిర్వహించిన భూభారతి (ఆర్.ఓ.ఆర్ - 2025) నూతన చట్టం అవగాహన సదస్సులలో పాల్గొన్నారు. ముందుగా కాశ్మీర్ లోని పహల్గామ్





మృతులకు నివాళులు అర్పించిన సదస్సు, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహనీయుడైన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి నాడు భూభారతి (ఆర్.ఓ.ఆర్ - 2025) నూతన చట్టం ప్రారంభించడం జరిగినదని అన్నారు. ధరణిలోని సమస్యలను తీర్చడానికి అదే విధంగా రైతులకు భరోసా కల్పించాలనేది ఈ కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మొదటి ఆర్.ఓ.ఆర్ చట్టం 1971 లో వచ్చిందని, 2020 లో వచ్చిన రెండవ ఆర్.ఓ.ఆర్ చట్టం ధరణి చట్టం అని, ధరణిలో కఠినమైన నిర్ణయాలు ఉన్నందున సమస్యలు తలెత్తడం జరిగినదని అన్నారు. మండల, డివిజన్ స్థాయిలలో భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త చట్టం ద్వారా భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భూ కమతాలకు భూదార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. నిర్దిష్ట గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఇది వరకు అమలులో ఉన్న ధరణితో పోలిస్తే, రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని అన్నారు. భూధార్ నెంబర్ కేటాయిపు వల్ల భూ ఆక్రమణలకు, అనవసర వివాదాలకు అవకాశం ఉండదని, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు, భరోసా లభిస్తుందని అన్నారు. భూముల రికార్డులలోని పొరపాట్లను పరిష్కరించేందుకు ధరణిలో అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కరించుకునే వెసులుబాటు కల్పిస్తూ నూతన చట్టంలో అవకాశం కల్పించారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల ఆధునీకరణ చేస్తారని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నూతన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. 12-10-2020 నుండి 10-11-2020 వరకు పెండింగులో ఉన్న సాదాబైనామా దరఖాస్తులకు భూభారతి చట్టం ద్వారా క్రమబద్ధీకరించుకునే అవకాశం ఏర్పడిందని, హై కోర్టు విధించిన స్టే ఉత్తర్వులు తొలగిన మీదట వీటిని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఈ రోజు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో వేసి, ప్రతి రైతుకు ధరణిలో ఎదుర్కొన్న



సమస్యలను, ఇబ్బందులను తీర్చడానికి నూతన ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతు ఆత్మ గౌరవం దెబ్బతినకుండా, రైతుకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేలా 15 నెలలు కూలకషంగా చర్చించి రూపొందించడం జరిగిందని అన్నారు. అందుకే రైతులందరు భూభారతి చట్టంలోని అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఈ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులలో షాద్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ లావణ్య దేవేందర్, వైస్ ఛైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు దేవేందర్, కరుణ సుదర్శన్, చంద్రకళ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీడీఓ అరుంధతి, ఆర్డీఓ సరిత, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్, తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ ఏ. డి. రాజారత్నం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత-ప్రజారోగ్యానికి తొలిమెట్టు

**తిరుపతి ఏప్రిల్ 26, ( వెలుతురు)**
ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుంది. మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఈ దోమల లార్వా వృద్ధి చెందుతుంది. మలేరియా జ్వరానికి మూలం 'ప్లాస్మోడియం' అనే పరాన్నజీవి. ఇది దోమలతో ముఖ్యంగా ఆడ అనాఫిలస్ దోమల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తిస్తుంది. దోమలు తమ గుడ్లను రక్తంలో వృద్ధి చేసుకోవటానికి మనుషులను కుడుతుంటాయి. అప్పటికే మలేరియాతో బాధపడుతున్న వ్యక్తిని దోమ కుడితే దానికీ పరాన్న జీవి సోకుతుంది. ఆ దోమ మరొకరిని కుట్టినప్పుడు లాలాజలం ద్వారా వ్యక్తి రక్తంలోకి పరాన్నజీవి ప్రవేశిస్తుంది. ఇది కాలేయంలోకి చేరుకొని పరిపక్వమై, వృద్ధిచెందుతుంది. కాలేయ కణాలను ఇన్‌ఫెక్షన్‌కు గురిచేస్తుంది. ఆ కణాలు విచ్ఛిన్నం కావటం వల్ల పరాన్న జీవులు రక్తంలోకి, తర్వాత ఎర్ర కణాలకు చేరుకుని ఇన్ఫెక్షన్‌ను కలుగ చేస్తాయి. మలేరియా కారక పరాన్న జీవిలో ఫాల్సిఫారమ్, వైవాక్స్, ఒవేల్, మలేరియా అనే ముఖ్య రకాలున్నాయి. రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు ఏడాది పొడవునా దోమల నియంత్రణ చర్యలు తీసుకుంటున్నాం. గతంతో పోలిస్తే మలేరియా కేసులు ఏటేటా తగ్గుముఖం పడుతుండటం ఎంతో స్వాగతించాల్సిన విషయం. దోమలు కుట్టకుండా చూసుకోవటం-దోమ తెరలు వాడటం, ఇంటి పరిసరాల్లో దోమల నియంత్రణ మందులు వాడటం - కొబ్బరి చిప్పలు, పాతటైర్లు వంటివి లేకుండా చూసుకోవాలి.-కూలర్లలో నీరు లేకుండా చూసుకోవాలి. మలేరియా లక్షణాలైన చలి, వణుకుతో కూడిన జ్వరం-తలనొప్పి, ఒంటినొప్పులుపరీక్షలు ర్యాపిడ్ డయాగ్నొస్టిక్ టెస్ట్ (ఆర్‌డిటి) ప్యారాసైట్ ఎఫ్, వి ద్వారా



ఫాల్సిఫారమ్, వైవాక్స్ రకం మలేరియాను నిర్ధారించొచ్చు. రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో...జాతీయ కీటక జనిత వ్యాధి నిరోధక కార్యక్రమం (ఎన్‌విబిడిసిపి)లో భాగంగా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, జపనీస్ ఎన్సెఫలైటిస్, ఫైలేరియాకు సంబంధించిన కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం, ఎన్‌హెచ్‌ఎం సహకారంతో నిర్వహిస్తోంది. మలేరియా, ఇతర వ్యాధికారక దోమలతో కలిగే వ్యాధులకు ప్రాథమిక నిర్ధారణ, పూర్తి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సమగ్ర దోమ నియంత్రణ చర్యలు (ఎల్‌ఎల్‌ఐఎన్‌ఎస్)లో భాగంగా పురుగుమందుల స్ప్రే (ఐఆర్‌ఎస్)లను ప్రతిరోజూ విద్యా శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖల సమన్వయంతో సంయుక్తంగా నిర్వహిస్తున్నాం. 2025 లో జనవరి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదు.ప్రత్యేక కార్యక్రమాలు వెక్టర్ కంట్రోల్ అండ్ హైజీన్ యాప్ ప్రవేశపెట్టి వ్యాధి కారక, దోమల నియంత్రణ చర్యలపై డిజిటల్ ప్లాట్‌ఫాంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అమలు చేస్తున్నాం. జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఒలు సమీక్షా సమావేశాలు నిర్వహించి వ్యాధుల నియంత్రణపై చర్యలు తీసుకుంటున్నారు.గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు స్వచ్ఛత, వ్యక్తిగత రక్షణ చర్యలుపై అవగాహన కల్పిస్తున్నాం. 2027 నాటికి జిల్లాల్లో మలేరియాను పూర్తిగా నిర్మూలించటమే లక్ష్యంగా కృషి జరుగుతోంది. 1000జనాభాకు ఒక కేసు కన్నా తక్కువగా ఉండడం. ఎబిఇఆర్ వార్షిక రక్త పరీక్షా నిష్పత్తి 10 శాతానికిపైగా ఉండచం, ఎంబిఇఆర్ నెలవారీ రక్త స్మియర్ పరీక్షా నిష్పత్తి 1 శాతానికిపైగా ఉండేలా చూడటం.ఎపిఐ (వార్షిక పరాన్న జీవి ప్రబలత్వం 0.50 కన్నా తక్కువగా తగ్గించడం. స్థానికంగా జన్మించిన మలేరియా కేసులను పూర్తిగా నిరోధించటం.

అధిక మలేరియా ప్రబలమైన ప్రాంతాల్లో ఎల్‌ఎల్‌ఐఎన్‌ఎస్ దీర్ఘకాలం ప్రభావం చూపించే పురుగుమందు గల దోమతెర ద్వారా ప్రమాదంలో ఉన్న జనాభాకు పూర్తి రక్షణ కల్పించడం. మలేరియాకు తక్షణ నిర్ధారణ పూర్తి చికిత్స అందించటం. మలేరియా నియంత్రణఇండోర్ రెసిడ్యూయల్ స్ప్రే పరిధి జనాభాలో గృహాల్లో 85 శాతం లేదా అంతకంటే ఎక్కువస్థాయికి చేరుకోవడం, నిఘా నివేదికల పర్యవేక్షణ వారానికి నెలకు ఒకసారి సమీక్షలు నిర్వహించటం, సమాజ భాగస్వామ్యంతో ఐఇసి బిసిసి కార్యకలాపాలను బలోపేతం చేయడం ద్వారా కీటకజనిత వ్యాధులను నివారించడం జరుగుతుందని జిల్లా మలేరియా అధికారి శ్రీ G.K. రూప్ కుమార్ తెలిపినారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి మెడికల్ కాలేజీ సర్కిల్ వరకు స్లోగన్స్ మరియు బ్యానర్స్ తో వెళ్లి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావ్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, కిరణ్ కుమార్ డిప్యూటి డెమో, బాబు నెహ్రూ రెడ్డి హెచ్ ఇఓ,పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు,సబ్ యూనిట్ అధికారులు,పట్టణ ఆరోగ్య కేంద్రాల ANM లు ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరుపెక్కుతున్న కర్రెగుట్టలు

**వరంగల్, ఏప్రిల్ 26, ( వెలుతురు)**

నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌కు భద్రతా బలగాలు శ్రీకారం చుట్టాయి. దీంతో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలు ఎరుపెక్కుతున్నాయి. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా.. తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాల్లో విస్తరించి ఉన్న అడవుల్లోకి సాయుధ బలగాలు దూసుకెళ్తున్నాయి. తారసపడుతున్న మావోయిస్టులపై విరుచుకుపడుతున్నాయి. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు దాదాపు 100 పైగా ఐఈడీలను నిర్వీర్యం చేసినట్లు తెలుస్తోంది. కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న బలగాలకు అత్యవసర సామగ్రి, ఆహార పదార్థాలను వెంకటాపురం నుంచి హెలికాప్టర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు.నడిపల్లి, పూజారికాంకేర్, నంబిలో ప్రధానంగా కాల్పులు జరుగుతున్నాయి. ఊసూరు, రాంపురం, భీమంరంపాడు, కస్తూరిపాడు, చినవుట్లపల్లి, పెదవుట్లపల్లి, గుంజపర్తి, గల్గం, ఎలిమిడి, చెలిమెల, డోలీ, పామునూరు తదితర గ్రామాల్లో ఐఈడీ శబ్దాలు, కాల్పుల మోతతో అక్కడి జనం వణికిపోతున్నారు.ఎండ తీవ్రతకు భద్రతా బలగాలు వడదెబ్బ బారినపడుతున్నాయి. కూంబింగ్‌లో అస్వస్థతకు గురైన సుమారు 15 మందిని వెంకటాపురం చేర్చారు. మావోయిస్టు పార్టీ మిలిటరీ విభాగం పీఎల్‌జీఏ లక్ష్యంగానే పోలీసు బలగాలు బచావో కర్రెగుట్టలు ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి..తెలంగాణలోని ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాలతోపాటు ఛత్తీస్‌గఢ్ వైపు బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్ సరిహద్దులుగా సుమారు 90 కిలోమీటర్ల పొడవున ఈ కొండలు విస్తరించి ఉన్నాయి. సముద్ర మట్టానికి సుమారు 9 వేల అడుగుల ఎత్తులో ఉన్నాయి..దాదాపు 10 నుంచి 15 కిలోమీటర్ల మేర విస్తీర్ణం ఉండటంతో.. కొన్నేళ్లుగా మావోయిస్టులు స్థావరంగా మార్చుకున్నారు. దాదాపు వెయ్యి మంది పీఎల్‌జీఏ సభ్యులు ఇక్కడే ఉన్నట్లు నిఘావర్గాల అనుమానిస్తున్నాయి.కేంద్ర కమిటీ అగ్రనాయకులు హిడ్మా, దేవ, వికాస్, దామోదర్ వంటి వారు ఈ గుట్టల్లోనే ఉన్నట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. దీంతో సుమారు 3 వేల మంది బలగాలు ఈ ఆపరేషన్‌లో నిమగ్నమైనట్లు సమాచారంకొందరు గుట్టల్లో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. మరికొందరు ఊసూరు బ్లాక్‌తోపాటు ఇటు వాజేడు, వెంకటాపురం వైపు మకాం వేసినట్లు తెలుస్తోంది. అటువైపు ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో వేల సంఖ్యలో బలగాలు తిష్ట వేసి ఉన్న నేపథ్యంలో.. మావోయిస్టులు తెలంగాణ వైపు గుట్టలు దిగక తప్పదన్న అంచనాతో మాటు వేసినట్లు తెలుస్తోంది.మావోయిస్టు పార్టీలో పీఎల్‌జీఏనే మిలిటరీ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. 1999 డిసెంబరు 2న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మల్హార్ మండలం కొయ్యూరు ఎన్‌కౌంటర్‌లో పీపుల్స్‌వార్ కేంద్ర కమిటీ సభ్యులు నల్లా ఆదిరెడ్డి, ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి, శీలం నరేశ్ మృతిచెందారు. ఆ తరువాత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పీజీఏ) ఏర్పాటైంది.సీపీఐ-పీపుల్స్‌వార్‌తో మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా2004 సెప్టెంబరు 21న విలీనమై.. సీపీఐ-మావోయిస్టుగా అవతరించింది. ఈ క్రమంలో మిలిటరీ విభాగం పీఎల్‌జీఏగా అవతరించింది..పార్టీలోని సెంట్రల్ మిలిటరీ కమిషన్(సీఎంసీ)కి కోరుట్లకు చెందిన దేవ్‌జీ నేతృత్వం వహిస్తున్నారు. కానీ.. మోస్ట్ వాంటెడ్ హిడ్మా ఆధ్వర్యంలోని మొదటి ప్లటూన్ కీలకంగా ఉంది. దీన్ని నిర్మూలించగలిగితే మావోయిస్టు సీఎంసీ బలహీనపడుతుందని నిఘావర్గాలు నమ్ముతున్నాయి. ఈ నేపథ్యంలోనే కర్రెగుట్టల్లో హిడ్మా బృందం కోసం ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నాయి.

# బీఆర్ఎస్ పక్కా ప్లాన్

- **అసంతృప్తి వర్గాలను దగ్గరకు తీస్తున్న దళపతి**

**వరంగల్, ఏప్రిల్ 26, ( వెలుతురు)**

బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు కౌంట్ డౌన్ మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 ఏళ్లు పూర్తి చేసుకుని, 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో పెద్ద ఎత్తున రజతోత్సవాలను నిర్వహిస్తోంది. 10 లక్షల జన సమీకరణతో కనీవినీ ఎరుగని రీతిలో సిల్వర్ జూబ్లీ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు స్పీడప్ చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు.దీంతో అంతా వరంగల్ సభవైపే ఆసక్తిగా చూస్తోంటే..గులాబీ బాస్ కేసీఆర్ మాత్రం మాత్రం మరో కోణంలో ఆలోచిస్తున్నారట. 27న జరిగే బహిరంగ సభ సందర్భంగా కాస్త డిఫరెంట్ గా ప్లాన్ చేశారట గులాబీ పార్టీ నేతలు. అధికార కాంగ్రెస్ పార్టీని డిఫెన్స్ లో పడేసేలా ఎవ్వరూ ఊహించని సరికొత్త వ్యూహాన్ని రచించారని తెలుస్తోంది.అధికార కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్న నేతలపై బీఆర్ఎస్ నేతలు దృష్టి సారించారట. ఈనెల 27న పార్టీ రజతోత్సవ సభలో ఆయా కాంగ్రెస్ నేతలను కారు ఎక్కించేయాలని భావించారని తెలుస్తోంది. తమ ఎమ్మెల్యేలు పార్టీ మారిన పది నియోజకవర్గాల్లో పాత కాంగ్రెస్ నాయకులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారనే విషయాన్ని గుర్తించిన బీఆర్ఎస్..వారితో కొద్ది రోజులుగా సంప్రదింపులు జరుపుతున్నారట.తమను సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పిలిచి మాట్లాడలేదని, బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలతో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదనే అసహనంతో రగిలిపోతున్నారట ఆ 10 నియోజకవర్గాల కాంగ్రెస్ నేతలు. సరిగ్గా ఇక్కడే ప్రతిపక్ష బీఆర్ఎస్ చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేసిందన్న చర్చ జరుగుతోంది. అలాంటి అసంతృప్త నేతలను కారెక్కిస్తే అధికార పార్టీకి బిగ్ షాకే ఇచ్చినట్టు ఉంటుందన్నది గులాబీ పార్టీ పెద్దల ఆలోచనగా తెలుస్తోందిగులాబీ పార్టీలోని ఓ కీలక నేత కాంగ్రెస్ అసంతృప్త నాయకులతో రాయబారం నెరిపినట్లు తెలుస్తోంది. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయిని, అప్పుడు మీకే టిక్కెట్లు ఇస్తామని హామీ ఇచ్చారట. అంతే కాకుండా వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టికెట్స్ మీకేనని గ్యారంటీ కూడా ఇచ్చి వారిని కారెక్కించేందుకు ఒప్పించే ప్రయత్నం చేశారట.ఈనెల 27న ఎల్కతుర్తి రజతోత్సవ సభలో ఆ పది నియోజకవర్గాల్లో కనీసం ఏడెనిమిది నియోజకవర్గాల ముఖ్య నేతలకు పార్టీ అధినేత కేసీఆర్ చేత గులాబీ కండువాలు కప్పించాలి అని బీఆర్ఎస్ ప్లాన్ చేసిందని సమాచారం. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ పన్నిన రాజకీయ వ్యూహాన్ని ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టినట్లు తెలుస్తోంది.కొన్ని రోజులుగా అధికార కాంగ్రెస్ అసంతృప్తి నేతలతో బీఆర్ఎస్ నేతలు రహస్యంగా సంప్రదింపులు జరపడం, పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నించడంపై కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను అలర్ట్ చేశారట. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ కాంగ్రెస్ ముఖ్య నేతలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగారన్న టాక్ విన్పిస్తోంది. పార్టీ ఫిరాయింపులు జరిగిన ఆ పది నియోజకవర్గాల్లోని అసంతృప్త నేతలను బుజ్జగించేందుకు ప్రయత్నాలను మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఆ 10 మంది ఎమ్మెల్యేలను గులాబీ పార్టీ లోకి మళ్లీ రానిచ్చేది లేదంటున్న అక్కడి కాంగ్రెస్ నేతలపై ఆకర్ష్ అస్త్రం వేస్తోంది . మరి గులాబీ అస్త్రానికి ఆ నేతలు చిక్కుతారా .. కారెక్కుతార అన్నది ఇప్పుడు ఆసక్తి రేపుతోంది .. లేదంటే కాంగ్రెస్ బుజ్జగింపులకు తలొగ్గుతారా..ఈ నెల 27న ఓరుగల్లు వేదికగా ఏం జరగబోతుందో చూడాలి మరి.

# ఆపరేషన్ కర్రెగుట్ట...



**ఖమ్మం, ఏప్రిల్ 26, ( వెలుతురు)**

: కర్రెగుట్ట చుట్టూ యుద్ధవాతావరణం నెలకొంది. ఆపరేషన్ కగార్ పేరుతో 20 వేల మంది భద్రతా బలగాలు తెలంగాణ-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టను చుట్టుముట్టాయి. అదే సమయంలో హెలిక్యాప్టర్ ద్వారా ఆపరేషన్ కూడా నడుస్తోంది. మూడు రోజులుగా ఈ ఆపరేషన్ నడుస్తోంది. కర్రె గుట్టపై దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు డెన్ ఏర్పాటు చేసుకున్నట్టు సీఆర్పీఎఫ్ అనుమానిస్తోంది. కర్రెగుట్టపై ది మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత హిడ్మా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటి వరకు దండకారణ్యంలోని అబూజ్ మడ్ ప్రాంతాన్ని దాదాపుగా స్వాధీనం చేసుకున్నాయి కేంద్రబలగాలు. అబూజ్ మడ్ కు ఆనుకొని కర్రెగుట్ట మొదలవుతుంది.కర్రెగుట్టకు సంబంధించి.. బీజాపూర్ జిల్లాలోని ఊసూరు బ్లాక్, ఆవు పల్లి, పూజారి కాంకేడ్ ప్రాంతాలు ఛత్తీస్ గఢ్?లో ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాలకు విస్తరించి ఉన్నాయి. కర్రె గుట్టలపై తెలంగాణలో పాముడూరు, తడపల, జెల్ల, డోలి, చెలిమల, బండారు పల్లి, ముకునూరు గ్రామాలుండేవి. ఈ గ్రామాలను గతంలోనే ఖాళీ చేయించి వారికి వేరే ప్రాంతాల్లో పునరావాసం కల్పించారు. అయితే పెనుగోలు గ్రామస్తులు మాత్రం అక్కడే ఉన్నారు.ఆబూజ్ మడ్ పై కేంద్ర బలగాలు ఆపరేషన్ మొదలు పెట్టగానే మావోయిస్టులు సమీపంలోనే ఉన్న కర్రెగుట్టకు మారినట్టు తెలెస్తోంది. ఇక్కడ డెన్ లు ఏర్పాటు చేసుకొని ఆయుధాలను దాచినట్టు చెబుతున్నారు. ఇక్కడికి పోలీసులు, భద్రతా బలగాలు రాకుండా గుట్ట చుట్టూ ల్యాండ్ మైన్స్ పెట్టినట్టు సమాచారం. పలువురు ఆదివాసీలు వేట కోసం కర్రెగుట్టకు వెళ్లి ఇటీవల మృత్యువాత కూడా పడ్డారు.మావోయిస్టులు కర్రెగుట్టపై డెన్ ఏర్పాటు చేసుకున్నట్టు సమాచారం అందుకున్న కేంద్ర బలగాలు స్పెషల్ ఆపరేషన్ కు శ్రీకారం చుట్టాయి. మూడు వైపుల నుంచి గుట్టను చుట్టుముట్టాయి. దీంతో పాటు హెలిక్యాప్టర్లు, డ్రోన్ల ద్వారా అణువనువూ తనిఖీ చేస్తున్నాయి. అబూజ్ మడ్ పరిధిలోని ఆదివాసీ గూడేలకు రోడ్లు వేసుకుంటూ ఆపరేషన్ మొదలు పెట్టిన సీఆర్పీఎఫ్ బలగాలు ప్రస్తుతం కర్రెగుట్ట వద్దకు చేరుకున్నాయి. అయితే ఈ ఆపరేషన్ రాష్ట్ర పోలీసులకు సంబంధం లేకుండా జరుగుతోంది. అదే విధంగా ఫారెస్టు అధికారులు సైతం కర్రెగుట్ట వైపు రావద్దంటూ సీఆర్పీఎఫ్ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చే వరకు స్థానిక పోలీసులు ఎంటర్ అయ్యే అవకాశం లేదు.మావోయిస్టులు కర్రెగుట్టను సేఫ్టీ ప్లేస్?గా భావిస్తున్నారు. ఇదొక గుట్టల సముదాయం.. ఒక గుట్ట దిగగానే కొంత మైదాన ప్రాంతం ఉంటుంది.. ఆ వెంటనే గుట్ట స్టార్ట్ అవుతుంది. గుట్టల కింద సహజ సిద్ధంగా ఉండే బంకర్లు, సొరంగ మార్గాలున్నాయి. ఒక్కో బంకర్ చాలా విశాలంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. సెలయేళ్లు కూడా ప్రవహిస్తూ ఉంటాయి. మూడు కాలాలూ నీటి వసతి ఉంటుందని అంటున్నారు. అయితే అబూజ్ మడ్?ను సీఆర్పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్న దరిమిలా.. మావోయిస్టులు కర్రెగుట్టలను సేఫ్టీ ప్లేస్ గా భావించే భారీ మొత్తంలో ఆయుధాలను తీసుకొని ఇక్కడికి వచ్చి ఉంటారని తెలుస్తోంది. ఇక్కడే డెన్ ఏర్పాటు చేసి ఉంటారనే అనుమానాలున్నాయి.ఆపరేషన్ కగార్?లో భాగంగా కర్రెగుట్టపై బేస్ క్యాంప్ ఏర్పాటు చేసుకొనేందుకు సీఆర్పీఎఫ్, భద్రతా బలగాలు రెడీ అవుతున్నాయి. ఇక్కడ ఆయుధాలను భద్రపర్చిన మావోయిస్టులు తిరిగి వస్తే వారిని పట్టుకోవడమే ఈ బేస్ క్యాంప్ లక్ష్యమని అంటున్నారు. ఈ ఆపరేషన్ మూడు నెలల పాటు కొనసాగుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనా మావోయిస్టుల ఏరివేతలో ఇది అతి పెద్ద ఆపరేషన్ గా చెబుతున్నారు.

# మంత్రి వర్గం వాయిదాల పర్వంతోనే సరి..

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ( వెలుతురు)**



ఇదిగో.. అదిగో.. అన్నారు. కొందరైతే డేట్ కూడా ఫిక్స్ చేశారు. తీరా చూస్తే ఏదీ లేదు. వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఎప్పుడనేది.. అసలు అంతుచిక్కని ప్రశ్నగా మారిపోయింది. అయితే ఇప్పుడు మీనాక్షి నటరాజన్ కామెంట్స్‌తో మరోసారి కేబినెట్ అంశం తెరపైకొచ్చింది. మంత్రివర్గ విస్తరణ ఎవరి పరిధిలో ఉంటుందన్న టాపిక్‌పై తెలంగాణలో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయిమంత్రివర్గ విస్తరణ కోసం ఎన్నాళ్లుగానో ఎదురుచూపులు.. అంతకంతకూ పెరిగిపోయిన ఆశావహులు.. కాలం గడిచిపోతున్నా పదవీ కాంక్ష నెరవేరని నాయకుల ప్రయత్నాలకు ఫుల్‌స్టాప్ పడింది. ఇప్పట్లో కేబినెట్ విస్తరణ కష్టమేనన్న సంకేతాలతో కొన్నాళ్లుగా నేతలంతా సైలెంట్ అయిపోయారు. అయితే లేటెస్ట్‌గా మంత్రివర్గ విస్తరణపై రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలు సరికొత్త చర్చకు తెరలేపాయి. కేబినెట్ విస్తరణ అంశం ముఖ్యమంత్రి పరిధిలో ఉందంటూ పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.ఈ కామెంట్సే ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. మొన్నటిదాకా కేబినెట్ విస్తరణ అంశం కాంగ్రెస్ హైకమాండ్ చేతిలో ఉంటుందని చెబుతూ వచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులనే మంత్రిపదవి వరిస్తుందని.. ఆ నేతలు ఎవరనేది మాత్రం నిర్ణయించేది అధిష్టానమే పదేపదే చెప్పారు రేవంత్‌రెడ్డి. దీంతో ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల కోసం ఎంతోమంది సీనియర్లు అధిష్టానం పెద్దలను కలవడం, లేఖలు రాయడం జరిగింది.సీనియర్ నేత జానారెడ్డి కూడా హైకమాండ్‌కు లెటర్ రాశారు. రంగారెడ్డి జిల్లాకు ఛాన్సివ్వాలని ఖర్గేకు, కేసీ వేణుగోపాల్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అయితే ఓ అడుగు ముందుకేసి.. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే రాజీనామా చేస్తానంటూ పార్టీ పెద్దలకే అల్టిమేటం ఇచ్చారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానుంచి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారన్న ప్రచారం జరిగింది. ఇటు నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైతం ఢిల్లీ పెద్దలతో లాబీయింగ్ జరిపినట్లు జోరుగా ప్రచారం నడిచింది. ఇలా ఒక్కరేంటి.. మంత్రివర్గంలో చోటు దక్కించుకోవాలన్న తపనతో ఎందరో నేతలు హస్తినబాట పట్టారు.మరికొందరు విజ్ఞప్తి లేఖలు ఢిల్లీకి పంపారు.మొత్తంగా.. కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ ఒకలా.. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ మరోలా మాట్లాడటంతో నేతలంతా కన్‌ఫ్యూజన్‌లో పడ్డట్లు తెలుస్తోంది. మరీ ఈ కేబినెట్ విస్తరణ కన్‌ఫ్యూజన్‌పై క్లారిటీ రావాలంటే కాస్త ఆగాల్సిందే..!

# తెలంగాణలో పెరుగుతోన్న వడదెబ్బ మరణాలు..



**హైదరాబాద్, ఏప్రిల్ 26 ( వెలుతురు)**

తెలుగు రాష్ట్రాలో ఉష్ణోగ్రతలు చాలా పెరిగిపోతున్నాయి. సూర్యుడు ఏ మాత్రం జాలి, దయ, కరుణ లేకుండా తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ముఖ్యంగా తెలంగాణలో ఈ ఎండలు మరీ ఘోరంగా ఉన్నాయి. తెలంగాణలోని కొన్ని ప్రదేశాల్లో ఎండతీవ్రత 45 డిగ్రీలుగా ఉంది. దీంతో పలువురు మృత్యువాత పడుతున్నారు. వారం రోజుల్లో తెలంగాణలో హీట్ స్ట్రోక్ వల్ల దాదాపు 11 మంది చనిపోయారని రిపోర్ట్స్ చెప్తున్నాయి. అందుకే ప్రజలు హీటో స్ట్రోక్పై అవగాహన కలిగి ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు. వేసవి కాలంలో వడదెబ్బను చాలామంది ఎదుర్కొంటారు. అయితే సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే అది ప్రాణాంతకమవుతుందని గుర్తించుకోవాలి. చాలామంది తెలియక దాని గురించి పెద్దగా పట్టించుకోరు. కానీ దానికి ప్రాణాలు హరించే సత్తా ఉందని తెలుసుకోవాలి. అందుకే హీట్ స్ట్రోక్ రాకుండా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వడదెబ్బ వస్తే ఏమి చేయాలో.. ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో ఇప్పుడు చూసేద్దాం. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు లేదా ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నప్పుడు.. శరీర ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవిస్తాయి. అవి హీట్స్ట్రోక్కి దారితీస్తాయి. ఎండలో తిరిగినప్పుడు లేదా.. ఎండలో ఎక్కువ పని చేసినప్పుడు ఇలా జరుగుతుంది. సాధారణంగా ఉండాల్సిన దానికంటే ఎక్కువగా శరీర ఉష్ణోగ్రతలు మారిపోయి వడదెబ్బకు దారితీస్తాయి. మేజర్ కేస్లలో హీట్ స్ట్రోక్ మెదడు, గుండె, మూత్రపిండాలు, కండారలపై తీవ్రమైన ప్రభావం చూపించి మృత్యువుకు దారి తీస్తాయి.

## వడదెబ్బకు కారణాలివే..

అధిక ఉష్ణోగ్రతల్లో బయటకు వెళ్లడం, పని చేయడం వడదెబ్బకు దారితీస్తాయి. శరీరానికి కావాల్సిన నీటిని తీసుకోనప్పుడు.. డీహైడ్రేషన్ వల్ల కూడా హీట్ స్ట్రోక్ వస్తుంది. ఎండ ఎక్కువగా ఉన్న సమయాల్లో ఎక్కువగా శారీరకంగా కష్టపడినా కూడా దీని బారిన పడతారు. బిగుతుగా ఉండే డ్రెస్లు కూడా శరీరానికి గాలిని అందించకుండా ఉక్కబోతను పెంచి వడ దెబ్బ సమస్యలను రెట్టింపు చేస్తాయి. వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి కూడా వడదెబ్బ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

## వడదెబ్బ లక్షణాలివే..

శరీర ఉష్ణోగ్రత సడెన్గా పెరిగిపోతుంది. 104°C లేదా 40°C దాటిపోతుంది. చర్మం ఎర్రగా, వేడిగా మారుతుంది. ఎక్కువ చెమట రావడం వల్ల పొడిబారిపోతుంది కూడా. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కూడా వడదెబ్బ లక్షణాలే. తీవ్రమైన తలనొప్పి, కళ్లు తిరగడం, కన్ఫ్యూజన్ ఎక్కువ అవ్వడం, వాంతులు, కండరాలు వీక్గా మారడం, నడవలేకపోవడం కూడా హీటోస్ట్రోక్ లక్షణాలని చెప్తున్నారు నిపుణులు.

## వడదెబ్బ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకపోవడమే మంచిది. ముఖ్యంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు ఇంట్లోనో లేదా ఆఫీస్లోనో ఉండండి. వీలైనంత వరకు నీటిని తాగండి. మీకు దాహంగా లేకున్నా శరీరానికి నీటిని అందించండి. హైడ్రేషన్ని అందించే ఫుడ్స్ కూడా తినొచ్చు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా, కంఫర్టబ్ ఉండే దుస్తులు వేసుకోండి. తలకు కచ్చితంగా క్యాప్ పెట్టుకోండి. లేదా స్కార్ఫ్ కట్టుకుని కళ్లకు షేడ్స్ పెట్టుకోండి. సన్స్క్రీన్ కచ్చితంగా ఉపయోగించాలి. దీనివల్ల శరీరం కూలింగ్ లక్షణాలు పొంది హీట్ బర్న్స్ రాకుండా చేస్తుంది. చల్లని నీటితో స్నానం చేయండి. వీలైనంతవరకు కూల్గా ఉండేందుకు ట్రై చేయండి. వేడి ఎక్కువగా ఉన్నసమయంలో శారీరక శ్రమ ఎక్కువగా లేకుండా చూసుకోండి. పిల్లలు, ఆరోగ్య సమస్యలున్నవారు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలి.

## హీట్ స్ట్రోక్ వస్తే ఫాలో అవ్వాల్సిన టిప్స్..

ఒకవేళ ఎవరైనా వడదెబ్బతో ఇబ్బంది పడుతుంటే వారికి వెంటనే ఫస్ట్ ఎయిడ్ అందించాలి. బాధిత వ్యక్తిని ముందు నీడలోకి తీసుకెళ్లాలి. శరీరంపై బిగుతుగా ఉన్న దుస్తులు తీసేయాలి. చల్లని నీటిని కాకుండా నార్మల్ నీటిని చిన్న చిన్నగా వ్యక్తికి అందించాలి. గాలి ఆడేలా చూసుకోవాలి. వెంటనే వైద్యుల దగ్గరికి తీసుకెళ్తే మరీ మంచిది. సరైన జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ రాకుండా చూసుకోవచ్చు. కానీ మీకు వడదెబ్బ వస్తుందని అనిపించిన వెంటనే నీడ ఉండే ప్రదేశాలకు వెళ్లిపోండి. తగినంత నీటిని అందించడం వల్ల శరీరంలోని ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయి. మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలు పోయే ప్రమాదముంది. కాబట్టి వీలైనంత వరకు నిపుణుల సూచనలు ఫాలో అయిపోండి.

# దానం కారులో ఖర్చీఫ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ( వెలుతురు)**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీకి దూరం అయ్యేటట్లే కనిపిస్తున్నారు. ఆయన చేస్తున్నవ్యాఖ్యలు, చేస్తున్న పనులు మళ్లీ బీఆర్ఎస్ కు దగ్గరయ్యేందుకేనన్నది స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే తరచూ ఆయన చేస్తున్న కామెంట్స్ అధికార పార్టీకి వ్యతిరేకంగా, తాను ఎన్నికై బయటకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. ఈ సౌండ్ విన్న వారికి ఎవరికైనా దానం నాగేందర్ ఖచ్చితంగా తిరిగి కారు ఎక్కేందుకేనన్నది చిన్న పిల్లాడికి కూడా అర్థమవతుంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ నియోజకవర్గంలో గెలిచిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ కు అనుకూలంగా మారారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మొదటి నుంచి అంతే... అంతటితో ఆగకుండా సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కూడా 2024లో పోటీ చేసిన దానంనాగేందర్ ఓటమి పాలయ్యారు. అయితే గత కొంతకాలంగా అధికార పార్టీ నిర్ణయాలను బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. హైడ్రా కూల్చివేతలను ఆపేయాలనంటూ ఆయన హుకుం జారీ చేశారు. హైడ్రా వల్ల ప్రభుత్వ ప్రతిష్ట మరింత దిగజారి పోతుందని కూడా అన్నారు. అంతటితో ఆగకుండా దానం నాగేందర్ తన నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం కూడా చేశారు. దానం నాగేందర్ మూసీ నది ప్రక్షాళన జరగాలంటూనే అదే సమయంలో పేదల ఇళ్లను కూల్చితే తాను ఒప్పుకోనని తెగేసి చెబుతున్నారు. దానం నాగేందర్ కు మంత్రి పదవి వస్తుందని భావించినా అది సాధ్యంకాలేదు. దీంతో నాగేందర్ ఫ్రస్టేషన్ కు లోనవుతున్నట్లు కనిపిస్తుంది. తేలని నిర్ణయం తాజా వ్యాఖ్యలతో... ఇక మరో అడుగు ముందుకు వేసి హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదంలో నోటీసులు అందుకున్న ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు కూడా అండగా నిలిచారు. స్మితా సబర్వాల్ రీట్వీట్ చేసిన విషయాల్లో తప్పేమీ లేదని అనడంతో దానం నాగేందర్ నేరుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగానే వ్యాఖ్యానించినట్లు స్పష్టమవుతుంది. స్మితా సబర్వాల్ కాంగ్రెస్ ను ఉద్దేశించి ఏమీ అనలేదని దానం నాగేందర్ వెనకేసుకొచ్చారు. మరొక వైపు ఈనెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతమవుతుందని కూడా దానం నాగేందర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఈ సభకు భారీ సంఖ్యలో జనం హాజరవుతారన్న ఆయన కేసీఆర్ ను చూసేందుకు, ఆయన మాటలను వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అని కారులో కర్చీఫ్ వేసినట్లయింది.



# ఘనంగా మేడే వేడుకల నిర్వహణ

- సిఐటియు జిల్లా నాయకుల వెల్లడి




**కడప, ఏప్రిల్26( వెలుతురు):**
జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికులు, నాయకులు 36 మండలాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్టణాల్లో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల కార్యక్రమాలకు విభజించారని గుర్తు చేశారు. ఈ హక్కును కాలరాయడం దుర్మార్గమని చెప్పారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టు-కుని మే 20న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ- సభ్యులు గోపి, పవన్, కొండయ్య పాల్గొన్నారు.

# తమిళనాట దారుణ టన

- వివాహేతర సంబంధంతో చిన్నారి హత్య



**చెన్నై, ఏప్రిల్26( వెలుతురు):**
తమ వివాహేతర సంబంధానికి అడ్డం వస్తోందని ఆగ్రహించిన ఓ తల్లి, ఆమె ముగ్గురు ప్రియులు రెండున్నరేళ్ల బాలికపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా చిన్నారికి మద్యం తాగించి పడుకోబెట్టేందుకు యత్నించారు. దెబ్బలకు తాళలేక ఆ చిన్నారి మృతి చెందింది. తమిళనాడు తిరునల్వేలి జిల్లాలో జరిగిన ఈ ఘోరానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... దిసైవినై ద్వారంబట్టు ప్రాంతంలో శరత్, బృంద (25) అనే భార్యాభర్తలు నివసిస్తున్నారు. వేర్వేరు కులాలకు చెందిన వీరు నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వీరికి దర్శిని (2) అనే కుమార్తె ఉంది. శరత్ కోవైలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బృంద కొంతమంది యువకులతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గత బుధవారం రాత్రి లింగసెల్వం, ముత్తుచుదర్, బెంజమిన్ అనే ముగ్గురు యువకులు బృందాను, ఆమె కుమార్తె దర్శినిని వాళతొట్టమ్ అనే ప్రాంతానికి తీసుకెళ్ళారు. ఆ తర్వాత దర్శినిని రోడ్డు పక్కనే కూర్చోబెట్టి బృందాతో గడిపేందుకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఏడుస్తుండడంతో. తమకు అంతరాయం కలిగిస్తుందని ఆగ్రహించిన ముగ్గురు యువకులు, బృంద కలిసి ఆ చిన్నారి చేత బలవంతంగా మద్యం తాగించగా, కొద్దిసేపటికే ఆ చిన్నారి ప్రాణాలు విడిచింది. ఇంత జరిగినా ఏ మాత్రం దిగులు చెందని బృంద మరుసటి రోజు తన కుమార్తె అనారోగ్యంతో మృతి చెందినట్లు- నాటకమాడింది. భర్త, కుటుంబీకులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బృందాను, ఆమె సన్నిహితులను తమదైన శైలిలో విచారించడంతో అసలు గుట్టురట్టయ్యింది. దీంతో ఆ నలుగురినీ పోలీసులు అరెస్టు చేశారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

- నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

**నాగర్ కర్నూలు, ఏప్రిల్26( వెలుతురు):**





తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ- డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

# భారత్ సమ్మిట్‌లో ఇండియా మ్యాప్‌ని అలా?

## రేవంత్ సర్కారు కొత్త తలనొప్పి

**హైదరాబాద్, ఏప్రిల్26( వెలుతురు):**
జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్‌లో జరిగిన మారణహోమంపై దేశమంతా రగిలిపోతున్న వేళ.. తెలంగాణ కాంగ్రెస్ మరో వివాదంలో చిక్కుకుంది. 'గ్లోబల్ జస్టిస్ అందించడమే ప్రధాన లక్ష్యం' అనే ఇతివృత్తంతో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏప్రిల్ 25 నుంచి ఏప్రిల్ 26 వరకు "భారత్ సమ్మిట్ 2025" నిర్వహిస్తుండగా.. సుమారు 100 దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమ్మిట్?లో.. ఏర్పాటు చేసిన భారతదేశ చిత్ర పటం తప్పుగా ఉండటం ఇప్పుడు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. భారత సమ్మిట్‌లో పాల్గొన్న ఫొటోలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేయగా.. ఈ వివాదం చెలరేగింది. రాజగోపాల్ రెడ్డి ఫొటోల్లో దూరంగా ఓ ఇండియా చిత్రం కనిపిస్తుండగా.. అందులో జమ్మూ కాశ్మీర్‌ను పూర్తిగా ముద్రించనట్టుగా కనిపిస్తోంది. దీంతో.. ఒక్కసారిగా వివాదం చెలరేగింది. బీజేపీ నేతలే కాకుండా చాలా మంది నెటిజన్లు.. ఈ విషయంపై తీవ్ర స్థాయిలో విమర్శలతో విరుచుకుపడ్డారు. ఈ పరిణామంతో కాసేపటికే ఆ పోస్ట్‌ని రాజగోపాల్ రెడ్డి డిలీట్ చేశారు.అయినప్పటికీ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోస్ట్ చేసిన ఫొటోలను స్క్రీన్ షాట్ తీసిన.. బీజేపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ రచ్చ చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ దేశద్రోహి, ప్రజావ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేసే ఓ క్లాసిక్ ఉదాహరణ అని బీజేపీ నేతలు ఆరోపిస్తూ.. పోస్టులు పెడుతున్నారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ అఫీషియల్ ఖాతాలో స్క్రీన్ షాట్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు పోస్టు చేశారు. తెలంగాణ ప్రజల పన్నుల నుంచి వచ్చిన ప్రభుత్వ నిధులను వినియోగిస్తూ.. కేవలం కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రమే ఆహ్వానితులుగా సమ్మిట్‌ను నిర్వహించారని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం మాత్రమే కాదు, ఇది దేశ ద్రోహం అని బీజేపీ తెలంగాణ




అభివర్ణించారు.కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యాప్‌లో లద్దాఖ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ ను ఉద్దేశపూర్వకంగా తొలగించారని బీజేపీ తెలంగాణ మండిపడింది. ఇది ప్రపంచానికి చాలా ప్రమాదకరమైన, నీచమైన సందేశాన్ని పంపుతోందని నిప్పులు చెరిగింది. అంటే ఇవి ఇకపై భారత్‌లో భాగం కావని వారి ఉద్దేశమంటూ విమర్శించింది. ప్రజల పన్ను డబ్బులతో నిర్వహించిన ఈ కార్యక్రమం మన జవాన్ల త్యాగాలను అవమానించడం మాత్రమే కాకుండా, భారత దేశ సార్వభౌమాధికారాన్ని నేరుగా దెబ్బతీయడంగా బీజేపీ తెలంగాణ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అన్ని రెడ్ లైన్స్ దాటి పోయిందని.. ఇది దేశద్రోహ చర్య అని స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ తెలంగాణ దుయ్యబట్టింది.కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లోనూ ఇదే తరహా వివాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో భారత దేశ పటాన్ని కశ్మీర్, లేహ్ లేకుండా ముద్రించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. బీజేపీ నాయకులు అప్పట్లో కాంగ్రెస్ పార్టీ కావాలనే దేశానికి వెన్నుపోటు పొడుస్తోందని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పుడు తాజాగా చోటుచేసుకున్న ఈ ఘటన కూడా అదే తరహా దేశద్రోహ చర్య అని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించి వివరణ ఇవ్వాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ వ్యవహారం రానున్న రోజుల్లో రాజకీయంగా ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

# టార్గెట్ స్లీపర్ సెల్స్


**హైదరాబాద్, ఏప్రిల్26( వెలుతురు):**
2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. పుల్వామా 2019 తర్వాత జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటి. ఈ దాడి తర్వాత, కర్ణాటక సర్కార్ అప్రమత్తమైంది. ముఖ్యంగా బెంగళూరులో భద్రతను పటిష్టం చేసుకునేందుకు వేగంగా చర్యలు చేపట్టింది.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరులకు అన్ని వీసాలు రద్దు చేసింది కేంద్రం. పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీచేశారు. మెడికల్ వీసాలకు మాత్రం ఏప్రిల్ 29 వరకు అనుమతి ఇచ్చారు. భారత పౌరులు పాకిస్తాన్ వెళ్లరాదని కేంద్రం సూచించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, పాకిస్థానీయులను వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ నుండి అక్రమ వలసదారులను, స్లీపర్ సెల్స్‌ను వెతికే పనిలో పడ్డారు కర్ణాటక పోలీసులు.సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తానీ జాతీయులు భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించాలన్న కేంద్రం ఆదేశాలను అనుసరించి, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని వారిని గుర్తించి బహిష్కరించడంలో కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలుగా జాగ్రత్త తీసుకుంటుందని కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర స్పష్టం చేశారు. అక్రమ నివాసితులపై ఉచ్చు బిగించడంతోపాటు.. సరైన డాక్యుమెంటేషన్ లేని పాకిస్తాన్ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పరమేశ్వర తెలిపారు. "కేంద్ర నిఘా సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, కర్ణాటకలో, ముఖ్యంగా బెంగళూరులో చట్టవిరుద్ధంగా




నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, అదుపులోకి తీసుకుని, బహిష్కరణ కోసం వారిని హైకమిషన్‌కు అప్పగిస్తామని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి, కర్ణాటక రాష్ట్ర పోలీసులు లాడ్జీలు, అతిథి గృహాలు, ఇతర స్థావరాల్లో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. స్లీపర్-సెల్ కార్యకలాపాల గురించి ఏదైనా సమాచారం అందిన వెంటనే చర్య తీసుకోవడానికి నగరవ్యాప్తంగా స్థానిక పోలీసు స్టేషన్లలో CBI, IB అధికారులను మోహరించారు. బెంగళూరులో పాకిస్తానీయులు ఉన్నారంటూ ఇటీవలి శాసనసభ సమావేశంలో పరమేశ్వర తెలిపారు. కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 137 మంది అక్రమ వలసదారులను గుర్తించి అరెస్టు చేసిందని, వారిలో 25 మంది పాకిస్తానీ జాతీయులు అని వెల్లడించారు. ఇందులో 84మందిని బెంగళూరు నగరంలోనే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పాకిస్తాన్ నుండి వచ్చి సరియైన పత్రాలు లేని నివాసితులకు బెంగళూరు మహానగరం ప్రాథమిక కేంద్రంగా మారిందన్నారు. 2024 చివరలో, ఇంటెలిజెన్స్ బ్యూరో సూచన ప్రకారం బెంగళూరు శివార్లలోని జిగాని పారిశ్రామిక బెల్ట్‌లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో నకిలీ పత్రాలతో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ఒక పాకిస్తానీ జాతీయుడు, మరో ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశారు. వారికి నకిలీ పాస్‌పోర్ట్‌లు, గుర్తింపు తారుమారుకి దోహదపడే పెద్ద రహస్య నెట్‌వర్క్‌తో సంబంధాలున్నాయని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇటువంటి స్లీపర్ సెల్స్ నెలలు, సంవత్సరాలు సైలెంట్‌గా ఉంటారని, పెద్ద టాస్క్‌లో భాగం అయ్యేవరకు నగరంలోని సాధారణ జనంతో కలిసిపోతారని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నారు. స్లీపర్ సెల్స్‌పై ఫుల్ ఫోకస్ పెట్టిన బెంగళూరు పోలీసులు.. ఎలాంటి కమ్యునల్ హింసకు తావు లేకుండా... వారి అంతు తేల్చగలరా అన్నది ముమ్ముందు తేలనుంది.

# కాళేశ్వరం కథ కంచికేనా

**కరీంనగర్, ఏప్రిల్26( వెలుతురు):**
కాళేశ్వరం.. ఆసియాలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌గా గత కేసీఆర్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. ఈ ప్రాజెక్టుతో కొత్తగా లక్ష ఎకరాలు సాగులోకి వచ్చినట్లు చెప్పుకుంది. కాళేశ్వరం నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామలమైందని కేసీఆర్‌తోపాటు, నాటి మంత్రులు ఊదరగొట్టారు. సుమారు రూ.లక్ష కోట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ప్రారంభించిన మూడేళ్లకే కుంగినోయింది. బుంగలు పడ్డాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కాళేశ్వరం కుంగుబాటు కూడా ఓ కారణం.కాళేశ్వరం ఎంతో గొప్పలు చెప్పిన గత ప్రభుత్వం హయాంలోనే కీలకమైన లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. అన్నారం బ్యారేజీ పిల్లర్ల వద్ద బుంగలు పడ్డాయి. నిర్మాణ లోపాలు బయటపడ్డాయి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్, రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించి రాజకీయంగా దీర్ఘకాల ప్రయోజనాలు అందిస్తుందని భావించింది. అయితే, 2023 ఎన్నికలకు ముందు మేడిగడ్డ బ్యారేజీలో పగుళ్లు బయటపడటంతో ఈ ప్రాజెక్ట్ బీఆర్ఎస్‌కు భారంగా మారింది. ఇప్పుడు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సమర్పించిన నివేదిక మరో షాక్ ఇచ్చింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని, వీటిని ఉపయోగిస్తే ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదం ఉందని తేల్చింది.14 నెలల సుదీర్ఘ అధ్యయనం, పలు పరీక్షల తర్వాత NDSA సమర్పించిన నివేదిక ప్రకారం, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మూడు బ్యారేజీల డిజైన్, నిర్మాణంలో తీవ్ర లోపాలు ఉన్నాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీకెంట్ పైల్స్ కూలిపోవడంతో పాటు, బ్యారేజీల



ఎగువ, దిగువ భాగాల్లో రంధ్రాలు ఏర్పడినట్లు గుర్తించారు. ఈ బ్యారేజీలను యథావిధిగా ఉపయోగించకుండా, పూర్తిగా రీడిజైన్ చేసి నిర్మించాలని NDSA స్పష్టం చేసింది. ఈ లోపాల కారణంగా బ్యారేజీలు శాశ్వత నష్టానికి గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది.నివేదికలో మరో కీలక అంశం బయటపడింది. బ్యారేజీల నిర్మాణానికి ముందు అవసరమైన భూసార పరీక్షలు నిర్వహించలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను సిఫారసు చేసిన స్థలాలకు బదులు, ఇతర ప్రాంతాలకు మార్చడం జరిగింది, ఇది నిర్మాణ స్థిరత్వాన్ని దెబ్బతీసింది. అంతేకాదు, జాతీయ ఆనకట్టల భద్రత చట్టం-2021 ప్రకారం, వర్షాకాలానికి ముందు బ్యారేజీల భద్రతా తనిఖీలు చేయాల్సిన నిబంధనను కూడా పాటించలేదని నివేదిక వెల్లడించింది.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఘోష్ కమిషన్‌కు NDSA నివేదిక కీలక ఆధారంగా మారనుంది. ఈ నివేదిక బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక నిర్ణయాలు తీసుకున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేసీఆర్‌లను ప్రశ్నల వరుసకు గురిచేసే అవకాశం ఉంది. రాజకీయంగా, ఈ నివేదిక బీఆర్ఎస్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారి, ప్రతిపక్ష పార్టీలకు రాజకీయ ఆయుధంగా మారవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లోపాలను హైలైట్ చేస్తూ బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది.ప్రాజెక్ట్ రైతులకు సాగునీరు అందించడంలో కీలక పాత్ర పోషించాలని భావించారు, కానీ ఈ బ్యారేజీలు పనికిరాకపోవడం రైతాంగానికి నష్టం కలిగిస్తుంది. ప్రభుత్వం ఇప్పుడు బ్యారేజీల రీడిజైన్, పునర్నిర్మాణంపై దృష్టి సారించాల్సి ఉంది. ఇది భారీ ఖర్చుతో కూడుకున్న పని. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి డిమాండ్ పెరుగుతోంది.

# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

## సన్నాహాల్లో మూవీ బృందం

ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.



# 'కోర్ట్' మూవీలో ప్రియదర్శి నటనకు ఫిదా..

## స్పెషల్ గిఫ్ట్ పంపిన కోలీవుడ్ స్టార్ కపుల్

ఇటీవల చిన్న చిత్రంగా విడుదలై... సూపర్ హిట్‌గా నిలిచిన మూవీ 'కోర్ట్'. ప్రియదర్శి, శ్రీదేవి, హర్ష్ రోషన్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. నాని నిర్మాతగా రామ్ జగదీశ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. మార్చి 14న రిలీజైన మూవీకి తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లు కూడా కుమ్మేసింది. అలాగే విమర్శకుల ప్రశంసలు కూడా పొందింది. ప్రస్తుతం 'కోర్ట్' చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, తాజాగా ఈ సినిమా చూసిన తమిళ స్టార్ కపుల్ సూర్య, జ్యోతికకు మూవీ బాగా నచ్చింది. అందులోనూ న్యాయవాది పాత్రలో కనిపించిన నటుడు ప్రియదర్శి నటనకు వారు ఫిదా అయ్యారు. దాంతో ప్రియదర్శిని అభినందిస్తూ స్పెషల్ గిఫ్ట్ పంపారు. ఈ విషయాన్ని నటుడు ప్రియదర్శి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. వారు పంపిన బహుమతి తన హృదయాన్ని ఆనందంతో నింపేసిందని ఇన్‌స్టా స్టోరీలో పేర్కొన్నారు. కాగా, సినిమాలో ప్రియదర్శి జూనియర్ లాయర్ సూర్యతేజ పాత్రలో నటించిన విషయం తెలిసిందే. "సూర్య అన్న, జ్యోతిక మేడమ్‌కి 'కోర్ట్' మూవీ నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. మీరు పంపిన సందేశం, పువ్వులు నా హృదయాన్ని మాటల్లో చెప్పలేనంతగా నింపేశాయి. ఈ ఫీలింగ్‌ను మాటల్లో చెప్పలేను. నన్ను ఎంతగానో ప్రేరేపించిన న్యాయవాదులు చంద్రు (జై భీమ్ సినిమాలో సూర్య పాత్ర పేరు), వెంబా(పొన్‌మగల్ వందాల్ సినిమాలో జ్యోతిక పాత్ర) వెన్నుతట్టి ప్రోత్సహించినట్లు అనిపించింది" అని ప్రియదర్శి ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు.

# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

## థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై




అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో ఉన్న టీ- షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు' అని బన్నీ పేర్కొన్నారు. 'లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు.

# అలా చీప్ కామెంట్స్ ఎలా చేస్తారు

## సోషల్ మీడియా తీరుపై శేఖర్ మాస్టర్ ఆగ్రహం




ఓ మహిళా డ్యాన్సర్ విషయంలో సోషల్‌మీడియాలో వచ్చే కామెంట్స్ తనని ఎంతో బాధించాయని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి కామెంట్స్ ఎలా చేస్తుంటారని ప్రశ్నించారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన పలు కాంట్రవర్సీల గురించి మాట్లాడారు. ఇలాంటివన్నీ చీప్‌గా అనిపిస్తున్నాయన్నారు. పలు టీవీ కార్యక్రమాలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించడం సరదాగా అనిపిస్తుందని.. ఎలాంటి టెన్షన్స్ ఉండవని ఆయన వెల్లడించారు. కొరియోగ్రాఫర్‌గా వర్క్ విషయంలో కాస్త ఒత్తిడి ఉంటుంది. కానీ, టీవీ కార్యక్రమాలకు వచ్చేసరికి అలా ఏమీ ఉండదు. జడ్జ్‌గా వ్యవహరించడం రిలాక్స్‌గా అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ డ్యాన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డ్యాన్సర్ విషయంలో చాలా విమర్శలు ఎదురయ్యాయి. నిజం చెప్పాలంటే, ఆ సీజన్‌లో పాల్గొన్న మిగిలినవారితో పోలిస్తే ఆమె బాగా డ్యాన్స్ చేస్తుందనిపించింది. అందుకే ఆమెను మెచ్చుకున్నా. దానిని కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. టాలెంట్ ఉన్న వాళ్లను ప్రోత్సహించకూడదా? నా వల్లే ఆమె విజేత అయిందన్నారు. మా గురించి ఇష్టం వచ్చిన కామెంట్స్ చేశారు. సోషల్‌మీడియాలో నా పోస్టులకు ఆమె గురించి కామెంట్స్ పెట్టేవారు. ఆ సమయంలో నేను ఎంతో బాధపడ్డా. ఆ షో తర్వాత ఆమె ఎవరో కూడా నాకు తెలియదని ఆయన వెల్లడించారు. ఇండస్ట్రీలో ఒక ప్రముఖ కొరియోగ్రాఫర్‌తో తనకు పడదని వచ్చిన వార్తలపై మాట్లాడుతూ.. అందులో నిజం లేదన్నారు. అందరితోనూ తనకు సత్సంబంధాలు ఉన్నాయని చెప్పారు. మేమంతా మంచిగానే ఉంటాం. కలిసినప్పుడు మాట్లాడుకుంటాం. మేము సరదాగా మాట్లాడుకుంటున్న ఫొటోలు కూడా చాలా సందర్భాల్లో బయటకు వచ్చాయి. కాకపోతే, బయటవాళ్లు మాత్రం మా మధ్య ఏవో గొడవలు ఉన్నట్లు- మాట్లాడుకుంటున్నారంతే' అని శేఖర్ మాస్టర్ స్పష్టతనిచ్చారు.

# అమ్మా,నాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది


## నటి శృతిహాసన్ మనోగతం

తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను' అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి 'కూలీ' సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఆగస్టు 14న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.



# శర్వానంద్‌తో మరోమారు అనుపమ జోడీ

## సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం



టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

# 'మయసభ' వార్తల్లో నిజం లేదు

## - నాగ చైతన్య టీమ్



అక్కినేని నాగ చైతన్య, విలక్షణ దర్శకుడు దేవ కట్టా కాంబినేషన్‌లో 'మయసభ' అనే పొలిటికల్ డ్రామా తెరకెక్కనుందని, అందులో చైతన్య నటించనున్నారని గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని ఆయన బృందం స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని, సదరు ప్రాజెక్టుతో నాగ చైతన్యకు ఎలాంటి సంబంధం లేదని ఆయన టీమ్ తేల్చి చెప్పింది. ప్రస్తుతం నాగ చైతన్య తన పూర్తి దృష్టిని 'NC24' (వర్కింగ్ టైటిల్) అనే చిత్రంపైనే కేంద్రీకరించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అభిమానులు, మీడియా మిత్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. 'NC24' చిత్రానికి కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నారు. 'విరూపాక్ష'తో మంచి విజయాన్ని అందుకున్న దండు, ఈ చిత్రాన్ని ఒక భారీ మిస్టికల్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన సినిమా కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తించింది. పురాణాల ఛాయలతో కూడిన సాహసోపేతమైన పాత్రలో చైతన్య కనిపించనున్నట్లు పోస్టర్ సూచిస్తోంది. ఈ చిత్రానికి 'కాంతార', 'విరూపాక్ష' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. 'లాపతా లేడీస్' చిత్రంతో గుర్తింపు పొందిన యువ నటుడు స్పర్శ్ శ్రీవాస్తవ ఇందులో ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్టుతో నాగ చైతన్య సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

# యూఎస్ విద్యార్థులకు భారీ ఊరట

- కోర్టు మొట్టికాయలతో వీసా రద్దు నిర్ణయం వెనక్కి




**వాషింగ్టన్, ఏప్రిల్26( వెలుతురు):**

ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/చట్టబద్ధ హోదాను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గింది. ప్రధానంగా ఇటీవల కోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టింది. నిర్ణయాన్ని రద్దు చేసింది దీంతో ట్రంప్ సర్కార్ ఆ విద్యార్థుల లీగల్ స్టేటస్‌ను పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడించారు. వీసాలు రద్దయిన వారిలో కొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే వారి చట్టబద్ధ హోదాను తొలగించినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసింది. దీంతో డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. సాధారణంగా వీసా లేదా చట్టబద్ధ హోదా రద్దయినప్పుడు.. విదేశీ విద్యార్థుల వివరాలను పొందుపర్చే స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ డేటాబేస్ నుంచి వారి వివరాలు తొలగిస్తారు. అయితే, ఈ రికార్డుల టెర్మినేషన్‌కు సంబంధించిన ట్రంప్ సర్కారు త్వరలోనే కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు తొలగించిన విద్యార్థుల రికార్డులన్నింటినీ తిరిగి యాక్టివేట్ చేస్తున్నట్లు- ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు.

# అహ్మదాబాద్‌లో పోలీసుల విస్తృత గాలింపు

- 400 మందికి పైగా అనుమానాస్పదుల గుర్తింపు
- వారిలో 127మంది అక్రమ బంగ్లాదేశీయులు



**గాంధీనగర్,ఏప్రిల్26( వెలుతురు):**

జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో భారత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరవ్యాప్తంగా శనివారం క్రైమ్ బ్రాంచ్ అధ్వర్యంలో ముమ్మర తనిఖీలు, సోదాలు నిర్వహించింది. అందులోభాగంగా 400 మందికిపైగా అనుమానాస్పద వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించారు. వీరిలో 127 మంది బంగ్లా దేశీయులు అక్రమంగా దేశంలో నివసిస్తున్నట్లు గుర్తించారు. విచారణ అనంతరం వారి వారి ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించామని అహ్మదాబాద్ - బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ వెల్లడించారు. అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి ఈ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ సోదాహరణంగా వివరించారు.జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దీంతో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయారాష్ట్రాల్లో నివసిస్తున్న అక్రమ వలసదారులు మరి ముఖ్యంగా పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని వారిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్‌లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను భారత్‌లోని పలు దేశాల రాయబారులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేసిన విషయం విదితమే.

# హర్యానాలో దారుణ ఘటన

- చిన్నారిని చంపి..తల్లిపై సామూభిక అత్యాచారం

**చండీగఢ్, ఏప్రిల్26( వెలుతురు):**

రేపిస్టులు దారుణానికి ఒడిగట్టారు. బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో కలకలం రేపింది. జరిగింది. గత మంగళవారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసెలోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకెళ్లారు. అక్కడ చిన్నారి గొంతునులిమి హత్య చేసి చెత్త కుప్పలో పడేశారు. బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వదిలేసి పారిపోయారు. చిన్నారి మృతదేహం రాత్రంతా చెత్తకుప్పలోనే ఉంది. గురువారం స్పృహలోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్ అనే వ్యక్తితోపాటు-ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్.ఐ. యశ్‌వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# మాజీ ఎంపి బుట్టా రేణుకకు ఎల్ఐసి షాక్

- రుణాల రికవరీకి ఆస్తుల వేలానికి సిద్ధం

**కర్నూలు,ఏప్రిల్26( వెలుతురు):**

ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగం ఎల్ఐసీ హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పును తీసుకున్న కేసులో వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతుల నుంచి రికవరీకి రంగం సిద్ధం అయ్యింది. తీసుకున్న అప్పుడు ఈ దంపతులు తిరిగి చెల్లించ లేదు. దీంతో వారి ఆస్తులను వేలం వేసే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. కొంత కాలం పాటు కిస్తీలు సక్రమంగానే వీరు చెల్లించారు. కానీ గత ఐదేళ్లగా వీరు ముఖం చాటేశారు. సంస్థ ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపి.. వారితో చర్చించినా లాభం లేకుండా పోయింది. దీంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్ఐసీ చర్యలు చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15 ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు ఆ రుణాన్ని వినియోగించారు. ఈ రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు,వడ్డీ కలిపి ఇంకా రూ. 340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రతిపాదన ఉందని హెచ్‌ఎఫ్‌ఎల్ ప్రతినిధులు అంగీకరించ లేదు. ఆ క్రమంలో పలు ప్రతిపాదనలను సంస్థ ప్రతినిధుల ఎదుట ఆ దంపతులు ఎదుట ఉంచారు. అందుకు వారు సమ్మతించలేదు. దీంతో బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7,205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ సైతం స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఈ ఆస్తులను మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు. వీరి ఆస్తులను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భయంతో ఎవరు ముందుకు రావడం లేదనే ఓ చర్చ సైతం సాగుతోంది.




# విజయవాడకు బ్రాండ్ ఇమేజ్

- టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్యస్పందన
- ఎంట్రీలను మే 10 వరకు స్వీకరించాలని నిర్ణయం
- వెల్లడించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్26( వెలుతురు):**

రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడిని జతచేసి 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10న చివరితేదీగా నిర్ధారించినట్లు జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ -టైటిల్ పోటీ-లను నిర్వహించాలనే ఆలోచన రావడం జరిగిందన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే విధంగా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు. దరిమిలా ఇప్పటివరకు దాదాపు 200కు పైగా ఎంట్రీ-ల ద్వారా అత్యద్భుతమైన -టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. వాటిని పరిశీలించడంతో మరింత ఉత్సాహం పెరిగి, మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మే 10వ తేదీ ఎంట్రీ-లకు చివరితేదీగా నిర్ధారించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ -టైటిల్, ట్యాగ్‌లైన్‌ను మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. గడువు తేదీ అనంతరం విజయవాడ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా అత్యుత్తమమైన -టైటిల్, ట్యాగ్‌లైన్లను ఎంపిక చేయడం జరుగుతుందని, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొని ఎంట్రీలు పంపిన ప్రతిఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.



# రాజకీయ వ్యూహాత్మక చర్యలు...

**శ్రీనగర్, ఏప్రిల్26( వెలుతురు):**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 25 భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఇది గత రెండు దశాబ్దాలలో భారత్‌లో పౌరులపై జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఒకటిగా నిలిచింది. ఈ దాడి కాశ్మీర్‌లోని బైసరాన్ మేడో వద్ద జరిగింది. దీనిని 'మినీ స్విట్జర్లాండ్' అని పిలుస్తారు. ఈ ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడిని తీవ్రతరం చేసింది, సింధూ జలాల ఒప్పందంను నిలిపివేసింది, అట్టారీ- వాఘా సరిహద్దును మూసివేసింది. పాకిస్థాన్ దౌత్యవేత్తలను బహిష్కరించింది. అయినప్పటికీ, దేశవ్యాప్తంగా ప్రజలు ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, భారత్ ఎదుట ఉన్న సైనిక ఎంపికలు రాజకీయ, వ్యూహాత్మక చర్చలకు కేంద్రబిందువుగా మారాయి.భారత వాయుసేన రఫేల్, మిరాజ్ 2000 వంటి అత్యాధునిక ఫైటర్ జెట్లను ఉపయోగించి, పాకిస్థాన్‌లోని కీలక సైనిక కేంద్రాలు లేదా ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన దాడులు చేయడం ఒక ఎంపికగా ఉంది. 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్‌ల తర్వాత సేకరించిన అనుభవాలను ఉపయోగించి, ఈ జెట్లు ప్రత్యర్థి రక్షణ వ్యవస్థలను ఛేదించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. అయితే, ఇటువంటి దాడులు అంతర్జాతీయ ఒత్తిడిని తెచ్చిపెట్టవచ్చు. ముఖ్యంగా యునైటెడ్ నేషన్స్ లేదా ఇతర ప్రముఖ దేశాల నుంచి . ఈ ఎంపిక అమలు చేయాలంటే, భారత్ దౌత్యపరమైన ఒత్తిడిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. దాడులు కచ్చితమైన ఇంటెలిజెన్స్‌పై ఆధారపడి ఉండాలి.పాకిస్థాన్ ఇటీవల సిమ్లా ఒప్పందంను నిలిపివేస్తామని బెదిరించడంతో, నియంత్రణ రేఖ యొక్క పవిత్రతను ప్రశ్నార్థకం చేసింది. ఇది భారత్‌కు LOC దాటి ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసే అవకాశాన్ని అందిస్తుంది. ఇటీవలి LOC వద్ద పాకిస్థాన్ జరిపిన సీజ్‌ఫైర్ ఉల్లంఘనలు భారత్‌కు ఈ చర్యలకు నైతిక, వ్యూహాత్మక కారణాన్ని అందిస్తాయి. అయితే, కాశ్మీర్ కఠినమైన భౌగోళిక పరిస్థితులు, పాకిస్థాన్ దళాల బలమైన స్థానాలు, మరియు సుదీర్ఘ ఆపరేషన్ సమయం ఈ ఎంపికను సవాలుగా మార్చవచ్చు. ఈ కార్యకలాపాలు సమర్థవంతంగా అమలు చేయాలంటే, అధిక స్థాయి సమన్వయం మరియు రియల్- టైమ్ ఇంటెలిజెన్స్ అవసరం.2016 సర్జికల్ స్ట్రైక్స్ విజయవంతమైన నేపథ్యంలో, భారత్ పాకిస్థాన్‌లోని పెద్ద ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టవచ్చు. అయితే, పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్ అప్రమత్తంగా ఉండటం వల్ల ఈ దాడులు ఊహించని ప్రభావాన్ని సృష్టించకపోవచ్చు. విజయవంతమైన సర్జికల్ స్ట్రైక్స్‌కు రియల్-టైమ్ ఇంటెలిజెన్స్, శక్తివంతమైన స్పెషల్ ఫోర్సెస్, కచ్చితమైన ప్లానింగ్ అవసరం. ఈ ఎంపిక తక్కువ స్థాయి ఉద్రిక్తతలను సృష్టిస్తుంది. కానీ భారీ ఫలితాలను హామీ ఇవ్వదు, ముఖ్యంగా పాకిస్థాన్ రక్షణ వ్యవస్థలు హై అలర్ట్‌లో ఉన్నప్పుడు. LOC సమీపంలో ఉన్న పాకిస్థాన్ ఔట్‌పోస్ట్‌లు, సరఫరా మార్గాలు, లేదా ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని శతఘ్నులు, స్నైపర్ గన్స్, భారీ మోర్టార్‌లతో దాడులు చేయడం మరో ఎంపిక. ఈ దాడులు తక్కువ ఉద్రిక్తతలను సష్టిస్తాయి మరియు అంతర్జాతీయ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ విధానం శత్రు యొక్క సామర్థ్యాలను క్రమంగా బలహీనపరచడంలో సహాయపడుతుంది. కానీ భారీ సైనిక దాడుల వలె గణనీయమైన ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఈ ఎంపిక అమలు సరిహద్దు వెంబడి ఉన్న భారత సైన్యం ఖచ్చితత్వం, సాంకేతిక సామర్థ్యాలపై ఆధారపడుతుంది.సైనిక చర్యలు తీసుకోవడం వల్ల అంతర్జాతీయ సమాజం నుంచి, ముఖ్యంగా ఐక్యరాష్ట్రాలు, చైనా, లేదా ఐరోపా దేశాల నుంచి ఒత్తిడి రావచ్చు. పాకిస్థాన్ ఇప్పటికే సింధూ జలాల ఒప్పందం నిలిపివేతను 'యుద్ధ చర్య'గా పేర్కొంది. ఈ ఒప్పందాన్ని పాకిస్థాన్‌కు జీవనాడిగా భావిస్తోంది, ఎందుకంటే ఇది 240 మిలియన్ల పాకిస్థానీయుల నీటి అవసరాలను తీరుస్తుంది. అదనంగా, పాకిస్థాన్ తమ వైపు నుంచి సిమ్లా ఒప్పందం సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను నిలిపివేస్తామని బెదిరించింది, ఇది భారత్‌కు సైనిక చర్యలకు మరింత నైతిక కారణాన్ని అందిస్తుంది. అయితే, భారత్ ఈ చర్యలను అమలు చేయాలంటే, దౌత్యపరమైన సమతుల్యతను కాపాడుకోవడం, అంతర్జాతీయ మద్దతును సమీకరించడం కీలకం. ఉదాహరణకు, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ ఈ దాడిని ఖండిస్తూ భారత్‌కు సంఘీభావం తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ దాడికి సంబంధించి "ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదారులను గుర్తించి, ఊహించని విధంగా శిక్షిస్తామని" ప్రతిజ్ఞ చేసింది. అయితే, సైనిక చర్యలపై ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరిస్తోంది, ఎందుకంటే ఏదైనా తప్పిదం ద్వైపాక్షిక ఉద్రిక్తతలను యుద్ధ స్థాయికి తీసుకెళ్లవచ్చు. ఏప్రిల్ 25న హెూం మినిస్టర్ అమిత్ షా నివాసంలో సింధూ జలాల ఒప్పందం సస్పెన్షన్‌పై జరిగిన సమావేశం, ఈ చర్యల యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను సూచిస్తుంది. అదనంగా, సరిహద్దులో భారత సైన్యం హై అలర్ట్‌లో ఉంది, మరియు సైన్యం అధిపతి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, ఇది సైనిక సన్నాహాలను సూచిస్తుందిపహల్గాం దాడి భారత్-పాకిస్థాన్ సంబంధాలను 2019 పుల్వామా దాడి తర్వాత స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు ద్వైపాక్షిక సంబంధాలు దాదాపు శూన్య స్థాయికి చేరుకున్నాయి. సైనిక చర్యలు తీసుకుంటే, అవి భారత్ యొక్క జాతీయ భద్రతా లక్ష్యాలను బలపరచవచ్చు కానీ ఆర్థిక, రాజకీయ ఖర్చులను కలిగిస్తాయి. దౌత్యపరమైన చర్యలు, సింధూ జలాల ఒప్పందం సస్పెన్షన్ వంటివి, పాకిస్థాన్‌పై దీర్ఘకాలిక ఒత్తిడిని సృష్టిస్తాయి, కానీ సైనిక చర్యలు తక్షణ ఫలితాలను అందించవచ్చు. భారత్ యొక్క తదుపరి చర్యలు దేశీయ ఒత్తిడి, అంతర్జాతీయ రాజకీయాలు, వ్యూహాత్మక లక్ష్యాల సమతుల్యతపై ఆధారపడి ఉంటాయి.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com